



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం


బాపట్ల

బుధవారం | 7 మే 2025


# మనం ప్రజా సేవకులం

- ప్రజల క్షేమం కోసం పని చేయాలి
- ఎమ్మెల్యే, కార్పొరేటర్ ప్రజలకు జవాబుదారీగా ఉండాలి
- కార్పొరేటర్లు, అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలి
- పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టండి
- చెత్త పన్ను వసూళ్ళు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోండి
- నగరంలో నేటికి మెరుగుపడని పారిశుద్ధ్యం
- జీతాలు తీసుకుంటూ టైం పాస్ చేస్తే ఊరుకోను
- అమృత స్కీం-2 కింద గుండ్లకమ్మ పైప్‌లైన్లు పనులు పూర్తి చేస్తాం
- త్వరలో ఒంగోలుకు ప్రతి రోజు మంచి నీరందిస్తాం: ఎమ్మెల్యే దామచర్ల
- ఒంగోలు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో 124 అంశాలు అమోదం





ఒంగోలు, మేజర్‌న్యూస్ : మనం ప్రజా సేవకులం, నిత్యం ప్రజలకు అందుబాటులోనే ఉండాలి, ప్రజల క్షేమం కోసం నిరంతరం పని చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ మున్సిపల్ అధికారులకు సూచించారు. మంగళవారం ఒంగోలు నగరపాలకసంస్థ కౌన్సిల్ సాదారణ సమావేశం మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు శాసన సభ్యులు బీఎన్ విజయ కుమార్‌లతో పాటు టిడిపి, జనసేన, వైసిపి కార్పొరేటర్లు హాజరైయ్యారు. ఉదయం 11.50 మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన కౌన్సిపల్ ప్రారంభమయ్యింది. అజెండాలోని 124 అంశాలను సభ్యుల ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ప్రధానంగా నగరంలో పారిశుద్ధ్యం, త్రాగు నీరు, అభివృద్ధి పనులపై కొందరు సభ్యులు కౌన్సిల్‌లో మాట్లాడారు. కొన్ని డివిజన్లలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని, చెత్తా చెదారం సేకరణలో సిబ్బంది అలసత్వం ప్రదర్శిస్తున్నారని సభ్యులు ఆరోపించారు. అదే విధంగా కొన్ని ఏరియాల్లో చెత్త సేకరణ చేసే వారు రూ.50 నుండి రూ.100లు డబ్బులు అడుగుతున్నట్లు కార్పొరేటర్లు ఇమ్రాన్, గోపిలు కౌన్సిపల్ దృష్టికి తీసుకొచ్చారు. గత ప్రభుత్వంలో చెత్త సేకరణ పన్ను ఉండేది, ఈ ప్రభుత్వంలో

మిగతా 3లో



## తాగునీటి సమస్య రాకుండా చూడాలి

ప్రతి మూడో శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర'

అధికారులు జవాబుదారీగా పని చేయాలి

కొండపి అధికారుల సమీక్షలో మంత్రి స్వామి

టంగుటూరు, మేజర్‌న్యూస్ : వేసవి దృష్ట్యా ప్రజలకు నీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అధికారులను ఆదేశించారు. మంగళవారం ప్రకాశం జిల్లా తూర్పునాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గంలోని ఆరు మండలాల ఎంపీడీవోలు, ఈపీఆర్డీవోలు, పంచాయతీ కార్యదర్శులతో గ్రామాల వారీగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో నీటి సరఫరా, విద్యుత్, సీసీ రోడ్లు, పారిశుద్ధ్యం, డ్రెయిన్లు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి



మాట్లాడుతూ వేసవి దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలి. పాడైపోయిన మోటార్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. ఏ ఒక్క గ్రామంలో నీటి సమస్య ఉండకూడదు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతను పెంపొందించాలి. సైడ్ కాలువలు, డ్రెయిన్లలో పూడిక తీసి

మిగతా 3లో

## బర్లి పొగాకు రైతులకు సాంబన్న భరోసా

కచ్చితంగా కొనుగోలు చేసి తీరుతాం

కంపెనీల మెడలు వంచైనా కొనుగోలు చేస్తాం

రైతు ప్రయోజనాలు దెబ్బతింటే చూస్తూ ఊరుకోం

పొగాకు రైతుల ముఖాముఖిలో ఎమ్మెల్యే ఏలూరి

రైతులకు అండగా ఉంటాం: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్

కొనుగోలు చేసేలా చర్యలు: వ్యవసాయ కమిషనర్ ఢిల్లీరావు



పర్చూరు, మేజర్‌న్యూస్: రైతులు ధైర్యంగా ఉండండి.. ఇది రైతు ప్రభుత్వం రైతు ప్రయోజనాలే మాకు ముఖ్యం రైతులు ఇబ్బంది పడుతుంటే చూస్తూ ఊరుకోం... రైతులందరికీ అండగా ఉంటామని ప్రతి రైతు వద్ద బర్లి పొగాకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకునే బాధ్యత ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రైతులకు భరోసా ఇచ్చారు. బర్లి పొగాకు కొనుగోలు లేక రైతాంగం ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో నేపథ్యంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి అచ్చెన్నాయుడికి సమస్య తీవ్రతను వివరించారు. ఆ దిశగా ప్రభుత్వం యంత్రాంగంలో కదిలికొచ్చి నేరుగా రైతుల వద్దకే ప్రభుత్వం వచ్చేలా ఎమ్మెల్యే ఏలూరి కృషి చేశారు. దీనిలో భాగంగా మంగళవారం ఉప్పుటూరులో రైతులతో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీరావు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రైతులతో ముఖాముఖి నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పొగాకు నిల్వలు, రైతాంగం పడుతున్న ఇబ్బందులను నేరుగా తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో రైతులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ కచ్చితంగా ప్రతి రైతు నుంచి పొగాకు కొనుగోలు చేసి తీరుతామని పేర్కొన్నారు. రైతులెవరూ అధైర్యపడొద్దని, ఇబ్బందుల్లో ఉంటే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు. ప్రభుత్వం నేరుగా రైతుల వద్దకే వచ్చి సమస్యలు తెలుసుకునేందుకు ప్రభుత్వం కదిలి

మిగతా 3లో

## వైద్యులు బాధ్యతగా పనిచేయాలి

నాణ్యమైన వైద్యసేవలు అందాలి

సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

ఒంగోలు, మేజర్‌న్యూస్ : వైద్యులు, సిబ్బంది ఆసుపత్రికి హాజరవుతున్న సమయం, వారి పనితీరుపై పటిష్ట పర్యవేక్షణ అవసరమని జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఆయా ఆసుపత్రుల పర్యవేక్షకులు ఈ విషయాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆమె ఆదేశించారు. జిల్లాలోని ఏరియా ఆసుపత్రులు, కమ్యునిటీ ఆసుపత్రుల పనితీరుపై మంగళవారం ప్రకాశం భవనంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆసుపత్రుల వారీగా పనిచేస్తున్న సిబ్బంది, ఖాళీలు, రోజువారీ కార్యక్రమాలు, అందిస్తున్న సేవలు, ల్యాబరేటరీ, ఎక్స్‌రే, స్కానింగ్, ఎన్టీఆర్, బ్లడ్ బ్యాంకు, డయాలసిస్, విద్యుత్ జనరేటర్, మరమ్మతులు, ఇతర నిర్మాణ పనులు, ఎన్టీఆర్ వైద్య క్లయిమ్స్ పరిష్కార తీరు, తదితర అంశాలలో పురోగతిపై ఈ సందర్భంగా కలెక్టరు ఆరా తీశారు. సిఎస్ఆర్ క్రింద ఆసుపత్రులకు కావాల్సిన సహాయం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ

మిగతా 3లో



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# డయల్ 1100 నేరుగా సీఎం క్యాంప్ కార్యాలయంలో ఫిర్యాదు



బాపట్ల, మేజర్‌న్యూస్: పిజిఆర్ఎస్ ద్వారా నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయం లో ఫిర్యాదు చేసుకునే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం సమర్థం గా పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజల సమస్యలన్నీ పరిష్కరి ంచడానికి ప్రతి సోమవారం పిజిఆర్ఎస్(ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమం నిర్వహి స్తున్నామన్నారు. సమాజంలో నిరాదరణకు గురయ్యే గిరిజన, దివ్యాంగుల కొరకు ప్రతి నెలలో నాలుగో శుక్రవారం ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని చేపట్టామ న్నారు. జిల్లా స్థాయిలో జరిగే గ్రీవెన్స్ లో ప్రజలు నేరుగా కలెక్టర్ ని కలిసి ఫిర్యాదులు చేయవచ్చన్నారు. వినతి పత్రాల ద్వారా వారి సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకురావచ్చున్నారు. మండల స్థాయిలో తహసిల్దార్లు, ఎంపీడీవోలకు ఫిర్యాదులు చేయవచ్చన్నారు. ప్రజలు తమ సమస్యలపై నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయంలో ఫిర్యాదు చేయడానికి కాల్ సెంటర్ నెంబర్ 1100 ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ నెంబర్ కి కాల్ చేసి వారి సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ప్రజలు చేసే ప్రతి ఫిర్యాదును తక్షణమే రిజిస్ట్రేషన్ చేసి, రసీదు అందజేస్తారన్నారు. ఫిర్యాదు దారుడి సమస్య పరిష్కారం అవ్వగానే మీ సమస్య పరిష్కారం అయ్యిందంటూ తెలుగులోనే ఫిర్యాదుదారుడికి ధ్రువీకరణ పత్రాలు అందజేయాలన్నారు. మనమిత్ర పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రజల చేతిలో ప్రభుత్వ సేవలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వాట్సాప్ గవర్నెన్స్ ను ఏర్పాటు చేసిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా సుమారు 200 ప్రభుత్వ సేవలను ప్రజలకు అందిస్తున్నామని, ప్రజలు తమ మొబైల్ నెంబర్ నుండి వాట్సాప్ నెంబర్ 91 9552300009 కు హాయ్ అని పంపి సేవలను పొందవచ్చని వివరించారు.

## ఉప్పు పంట భూములు సర్వేకు అడుగులు



బాపట్ల, మేజర్‌న్యూస్: ఉప్పు పంట భూములను పరిశీలించి, వాటికి మార్కెట్ ధరలను నిర్ణయించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఉప్పు పంట భూముల పరిశీలన, ధరల నిర్ధరణ పై అధికారులతో మం గళ వారం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఆయన సమావేశం నిర్వహి ంచారు. ఉప్పు పంట భూములు ఉన్న ప్రాంతాలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఇందు కొరకు జిల్లాస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. జిల్లా పరిధిలోని చిన్నగంజాం మండలంలో 2,486 ఎకరాల భూములు సాల్ట్ కమిషన్ అధీనంలో ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆ భూములను సర్వే చేయాలన్నారు. ఆ భూమి ప్రస్తుత పరిస్థితిపై సమగ్ర నివేదిక రూపొందించాలని ఆదేశించారు. జిల్లా స్థాయి కమిటీ క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. తదుపరి ఆ ప్రాంతంలో మార్కెట్ ధరలు, ఉప్పు పంట భూముల విలువను నిర్ధరణ చేస్తూ ధరలపై నివేదిక సమర్పించాల న్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారి, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఈనెల తొమ్మిదవ తేదీన జరుగుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూ నుగుంట్ల సాయిబాబా మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం మధ్యాహ్నం గం 3.00 లకు భట్టిప్రోలు మార్కెట్ సెంటర్ వద్ద గల ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరుగనున్నదన్నారు. ఈ సమావేశ ముఖ్య ఉద్దేశ్యము గ్రామ కమిటీలు,బూత్, యూనిట్,క్లస్టర్ ఇన్చార్జ్ ల నియామకం గురించి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మన ప్రియతమ నేత వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు పాల్గొంటారని సాయిబాబా తెలిపారు. కావున భట్టిప్రోలు మండల పరిధిలోని అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ఈ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని విజయవంతం చేయగలరని సాయి బాబా కోరారు.

## పేద వర్గాలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి భట్టిప్రోలు మండలం పెదపులివర్రు గ్రామానికి చెందిన కందుల అర్జునమ్మ,ఓలేరు గ్రామానికి చెందిన ముమ్మలనేని మల్లికార్జునరావు,రాచూరు గ్రామానికి చెం దిన చిలకా సామ్రాజ్యం,భట్టిప్రోలు గ్రామానికి చెందిన అడిగోపుల విజయ మారుతి మణి, ఐలవరం గ్రామానికి చెందిన జొన్నాదుల హేమలత లు ప్రైవే ట్ ఆస్పత్రులలో అనారోగ్యంతో చికిత్సలు చేయించుకున్నారు. చికిత్సల కోసం అయిన బిల్లులను వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం ఆర్ ఎఫ్ కార్యాలయానికి పంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో కం దుల అర్జునమ్మకు రూ 41,886 లు,ముమ్మలనేని మల్లికార్జునరావు కు రూ 40,095 లు, చిలకా సామ్రాజ్యం కు రూ 37,878 లు,అడిగోపుల విజయ మారుతి మణికి రూ 25,000 లు,జొన్నాదుల హేమలత కు రూ 20,000 లు మొత్తం రూ 1,64,859 లు మంజూరు చేసి ఉన్నారు. మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు చెక్కు రూపం లో మాజీ మంత్రి,వేమూరు నియోజక వర్గ శాసనసభ్యులు ఆనంద బాబు మంగళవారం అందించారు.

## తాటి చెట్టు పడి వ్యక్తి మృతి



చెరుకుపల్లి, మేజర్ న్యూస్: మండలంలోని ఆరుంబాక పంచాయితీ ఎస్సీ కాలనీకి చెందిన వేము ఆదినారాయణ వయసు 40 (సుమన్) చెరుకుపల్లిలోని తాటి చెట్ల కోత మిషన్‌లో పనిచేస్తూ ఉంటాడు. మంగళవారం తాటి చెట్ల లోడు దింపే సమయంలో తాడిచెట్లు ఒక్కసారిగా మీద పడటంలో ఆదినారాయణ కు తీవ్ర గాయాలు అవటంతో వెంటనే స్థానిక వైద్యశాలకు తీసుకెళ్లగా మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## రెండో రోజుకు అమ్మవారి జయంత్యుత్సవాలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులో వేంచేసి యున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శ్రీవాసవి అమ్మవారి జయంతి మహో త్సవాలు అత్యంత భక్తిశ్రద్ధల తో సోమవారం ప్రారంభము య్యా యి. రెండవ రోజైన మంగళ వారం ఉదయంగం 7:30 లకు ఆర్యవైశ్య మహి ళలు,కన్యలచే తీసుకువచ్చిన బింది తీర్థంతో అమ్మవారి మూల విరాట్ కు నవ సఫల సహిత పంచామృతాలతో సహస్ర కలశా భిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మద్దుల వెంకటేశ్వరరావు-అనూరాధ దంప తులు పాల్గొన్నారు. అనంతరం అమ్మవారిని అలంకరించారు. గం 8 లకు శ్రీ రుద్ర చండీ హోమం సందర్భంగా అమ్మవారికి శ్రీ చక్రా ర్చన, నవావరణ పూజ,మంగళ శాసనం, మంత్ర పుష్పం,తీర్థ గోష్టి నిర్వహించారు. ఈ కార్యక్ర మాలు సికింద్రాబాద్ కు చెందిన డాక్టర్ పాల కుర్తి మనోహర్-మాధవి దంపతుల సహకారంతో నిర్వహించారు. రాత్రి గం 7 లకు శ్రీ వాసవి అమ్మవారి ఉత్సవ మృతికి చందు లూరి శివప్రసాద్-పద్మావతి దంపతులు సమర్పించిన మల్లెపూలతో ఉత్సవ మూర్తికి మల్లెలతో సామూహిక పూజా కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమాలను దేవస్థానం మహిళా కమిటీ సభ్యులు నిర్వహించారు. పూజలను ధూళిపూడికి చెందిన బ్రహ్మశ్రీ జానపాటి లీలా వేణుగోపాల శర్మ,వారి బృందంచే జరిపించారు. అనంతరం అమ్మవారికి మంత్రపుష్పం, తీర్థప్రసాదాలు జరిపించారు. ఈ కార్యక్రమాలను దేవస్థాన కమిటీ అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా మరియు కమిటీ సభ్యులు,మహిళా కమిటీ సభ్యులు,మరియు బూర్లె అరుణకుమారి తదితరులు పర్యవేక్షించారు.




## ప్రజల చేతిలో ప్రభుత్వ సేవలు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండల పరిధిలో ఉన్న అన్ని పంచాయితీ కార్యాలయాలలో మనమిత్ర స్టాండ్ దిస్ ప్రజలకు అందుబాటులో ఉండేలా పంచాయతీ అధికారులు చూడాలని ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి సూచించారు. ఈ సందర్భంగా మంగళవారం వాట్స్ ప్ గవర్నెన్స్ ప్రజల చేతి లో ప్రభుత్వ సేవలు మనమిత్ర స్టాండిస్ను ఆమె ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంలో ఆమె మాట్లాడుతూ ప్రజలకు కావ లసిన సేవలను మొబైల్ ఫోన్ల ద్వారా అన్ని సేవలు పొంద వచ్చు అన్నారు. ఈ వాట్స్ ప్ గవర్నెన్స్ ను ప్రతి ఒక్క రూ సద్వినియోగ పంచుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్ర మంలో పంచాయితీ కార్యదర్శులు బొమ్మిడి స్వామి, బెల్లం కొండ నాగ సుబ్బారావు, జూనియర్ అసిస్టెంట్ ఏ. రామ కృష్ణ పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



రేపల్లె మేజర్ న్యూస్: ఆశ వర్కర్లను కార్మికులకు గుర్తించి కనీసవేతనం 26వేలు ప్రమాద భరితం అయన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్ కోరారు. మే20 దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆశాడేల్లో రేపల్లె పట్టణం విశ్వేశ్వరం, మొల్లగుంట పీహెచ్సీలో మెడికల్ ఆఫీసర్స్ కి 20వ తేదీ సమ్మెలో పాల్గొంటున్నట్లు సమస్యలతో కూడిన వినతిపత్రం అందచేశారు. రేపల్లెలో పట్టణ క్లస్టర్ ఆఫీసర్ ఎస్ రమేష్ కి వినతిపత్రం అందించిన అనంతరం సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ కష్టపడి పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకపోను కార్మికులను బానిసలాగా మార్చే లేబర్ కోడ్స్ అమలుచేయటం దారుణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు సిహెచ్.వీరలక్ష్మి, గ్లోరీ,పావని,దేవి మరియు సిఐటియు నాయకులు కె ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు

## గ్రామ దేవత ఉత్సవాలు ప్రశాంతంగా జరగాలి: డిఎస్పీ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: గ్రామ దేవత శ్రీ మగధరమ్మ తల్లి సిడిమాను ఉత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు రేపల్లె డిఎస్పి ఆవుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళ వారం నిజాంపట్నం సందర్శించి మోదారమ్మ తల్లి దేవస్థాన కమిటీ పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ మెగధారమ్మ తల్లి ఉత్స వాలు గ్రామ పెద్దలు, ప్రజలు ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుం డా పోలీసులకు సహకరించాలన్నారు. తిరునాల సందర్భంగా ఊరేగింపు సమయంలో ఎవరు కూడా గజ్జలు, కర్రలు, మరియు మారనా యుధాలాంటివి ఉప యోగించరాదన్నారు. అలా ఉపయోగించడం వల్ల చట్టపరమైన చర్యలు తీసుకోబడునన్నారు. ఉత్సవాలను ఎప్పటికప్పుడు పరిశీలిం చేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. మరియు డ్రోన్లు వంటి అధునాతన సాం కేతిక పరిజ్ఞానం ఉపయోగించి కట్టుదిట్టమైన చర్యలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సుమారు 200 మంది పోలీస్ బందోబస్తు మధ్య తిరునాళ్ళ జరుపుకోవటం జరుగుతుందని ఈ కార్యక్రమంలో రేపల్లె రూరల్ సీఐ సురేష్ బాబు, నిజాంపట్నం ఎస్ఐ కే. తిరుపతిరావు, దేవస్థానం కమిటీ చైర్మన్ కన్నా శ్రీనివాసరావు, బోటు యూనియన్ అధ్యక్షులు మోపిదేవి శ్రీనివాస రావు, పొన్నాడ రగయ్య, నిజాంపట్నం పంచాయతీ ఉపసర్పంచ్ మోపిదేవి మార్కండే యులు, ఆలయ కమిటీ నెంబర్లు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబం విజయం సాధించినప్పుడే నిజమైన శ్రేయస్సు: కమిషనర్

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రతి కుటుంబం విజయం సాధించే అవకాశం ఉన్నప్పుడే నిజమైన శ్రేయస్సు సాధించబడుతుందనే నమ్మకం పై ఆధారపడి ఉంటుందని మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్, ఆదేశముల మేరకు జీరో పావర్టీ-పి4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్‌షిప్) ఇనిషియేటివ్ ద్వారా, సంపన్న పౌరులు (మార్గదర్శి) ఆర్థికంగా బలహీనంగా ఉన్న కుటుంబాలకు (బంగారు కుటుంబం) సామాజిక , ఆర్థిక, సంపూర్ణ సహాయం అందించటంలో తన వంతు బాధ్యతగా ఆయన



మద్దతు ఇవ్వడానికి మార్గదర్శి గా ముందుకు వచ్చారు. అందులో భాగంగా బాపట్ల పురపాలక సంఘ పరిధిలో ఇప్పటికీ 5 షెడ్యూల్ ట్రైబ్స్ బంగారు కుటుంబాలను దత్తతు తీసుకోగా మూడవ వార్డు రాజీవ్ గాంధీ కాలనీ నందు ఆయన ఒక బంగారు కుటుంబమైనటువంటి మొదగండి సంధ్య యొక్క గృహాన్ని స్వయంగా సందర్శించారు. వారి యొక్క కుటుంబ స్థితిగతులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వారి యొక్క కుటుంబ వివరములు గురించి అడుగగా ముగ్గురు సంతానమని తెలిపారు. ఆ ముగ్గురు పిల్లలతో కమిషనర్ కొంతసేపు ముచ్చటించారు. పిల్లలు యొక్క విద్య యందు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. వారి కుటుంబ ఎదుగుదల, సమిష్టి వృద్ధి ప్రయాణానికి వారికి కొన్ని సూచనలు చేశారు.

## వైద్యులు బాధ్యతగా పనిచేయాలి

**మొదటి పేజీ తరువాయి** ఆసుపత్రులకు అవసరమైన సదుపాయాలను కల్పించడంపై తాను దృష్టి సారించినట్లు చెప్పారు. పై స్థాయి అధికారులనే ధిక్కరించే స్థాయిలో సిబ్బంది వుంటే మీరేం చేస్తున్నట్లు ఇలాంటి వారి వల్ల మొత్తం వ్యవస్థే గాడి తప్పే అవకాశం ఉంది. ఇర్రెగ్యులర్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోండి' అని కలెక్టరు దిశా నిర్దేశం చేసారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం లో సిబ్బంది, వైద్యుల నిర్లక్ష్యం ఎంత మాత్రం సహించబోనని ఆమె హెచ్చరించారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ శ్రీనివాస నాయక్, డిఎంహెచ్‌వో టి. వెంకటేశ్వర్లు, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కో-ఆర్డినేటర్ హేమంత్, ఆయా ఆసుపత్రుల సూపరింటెండెంట్‌లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## బర్లి పొగాకు రైతులకు సాంబన్న భరోసా

**మొదటి పేజీ తరువాయి** వచ్చిందని ఇది ప్రజా ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని పేర్కొన్నారు. ఏ ఒక్క రైతు నష్టానికి పంటను అమ్ముకోవాల్సిన అవసరం లేదని సరైన ధర లభించే వరకు పంట కొనుగోలు చేసే వరకు విశ్రమించకుండా రైతాంగానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.రైతులు బాగుంటేనే ప్రభుత్వం బాగుంటుందని కంపెనీలు బాగుంటాయని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. పొగాకు కంపెనీలు సైతం రైతుల కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవాల్సిన బాధ్యత కంపెనీల దేనన్నారు. కంపెనీలు పద్ధతి మార్చుకొని రైతుల పంటలను కొనుగోలు చేయాలని కొనుగోలు చేయని పక్షంలో మెడలు వంచైనా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. రైతులు కష్టంలో ఉన్నప్పుడు ఆదుకోవాల్సిన బాధ్యత కంపెనీలకు లేదా అని ప్రశ్నించారు. రైతు ప్రయోజనాలను దెబ్బతీసే ఉద్దేశాన్ని తాము ఖండిస్తున్నామని, అలా చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రైతుల ప్రయోజనాలు రైతు మేలే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

**ఆందోళన చెందొద్దు: రాజశేఖర్**

రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని, ఎలాంటి చర్యలకు పాల్పడవద్దని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ పేర్కొన్నారు రైతాంగానికి ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఏలూరి రైతాంగం పక్షాన నిలిచి ప్రభుత్వాన్ని రైతుల వద్దకు తీసుకు వచ్చారని పేర్కొన్నారు. సమస్యను పరిష్కరించేలా ఎమ్మెల్యే ఏలూరి కృషి చేస్తున్నారని వెల్లడించారు. కంపెనీలు సైతం లాభాలు గడ్డించినప్పుడు నష్టాల్లో ఉన్నప్పుడు కూడా రైతాంగానికి హితోధికంగా సాయపడాల్సిన బాధ్యత ఉందని రాజశేఖర్ పేర్కొన్నారు. రైతులు కొంత సమయనం పాటించాలని ఒక పద్ధతి ప్రకారం కొనుగోలు చేసేలా సమస్య పరిష్కరించేలా బాధ్యత తీసుకుంటామన్నారు.

**రైతుల ప్రయోజనాలు ముఖ్యం: ఢిల్లీరావు**

రైతు ప్రయోజనాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. రైతులకు మేలు జరిగే వరకూ కృషి చేస్తామని యంత్రాంగం అనుక్షణం అండగా ఉంటుందన్నారు. రైతుల అభ్యర్ధన మేరకు ఒక పద్ధతి ప్రకారం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని, లేని పక్షంలో మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసే అంశాన్ని పరిశీలిస్తామన్నారు. సమస్యను పరిష్కరించే వరకు విశ్రమించేది లేదని పేర్కొన్నారు.

## తాగునీటి సమస్య రాకుండా చూడాలి

**మొదటి పేజీ తరువాయి** ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి. అన్ని గ్రామాల్లో ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర నిర్వహించాలి. అన్ని గ్రామాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేయాలి. అధికారులు ప్రజలకు జవాబుదారీతనంతో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలు చేపట్టామన్నారు. విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకెళ్తోందని మంత్రి స్వామి అన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం

### గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు - యువత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి
### 20 లక్షల ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం - అర్జీల స్వీకరణలో ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత అని సమస్యల పట్ల అధికారులు సత్వరమే స్పందించాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారుల ఆదేశించారు. భూ సమస్యల పరిష్కారానికి అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం దిశగా పనిచేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించేందుకు చొరవ చూపాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలన్నారు. సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. గ్రామాలలో సిసి



రోడ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రచించారని అధికారులు సూచించారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమం అభివృద్ధి ఫలాలు అందించాలన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. యువత ఆయన రంగాలలో మెలుకువలు , శిక్షణ పొందాలని సూచించారు. రానున్న రోజుల్లో 20 లక్షల మందికి ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. యువత తమలో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు శిక్షణ పొందాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాజధాని అమరావతి నిర్మాణం పరుగులు తీస్తుందని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి కల్పిస్తుందన్నారు. యువత ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలన్నారు.



## అంకితభావంతో పనిచేసి ప్రజలు మన్ననలు పొందాలి

దర్శి, మేజర్‌న్యూస్. నర్సులు అంకితభావంతో పనిచేసి ప్రజలు మన్ననలు పొందాలని డాక్టర్ చేతన్ కోరారు. జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలోని 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో ప్రకాశం జిల్లా ఐఆర్సీయస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, మానవత స్వచ్ఛంద సేవాసంస్థ కన్వీనర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చేతన్ అధ్యక్షత వహించారు. పారామెడికల్ లెప్రసీ ఇంచార్జ్ సుబ్బారెడ్డి, హెల్త్ సూపర్వైజరు సుహాసిని ప్రసంగించారు.డాక్టర్ చేతన్ అధ్యక్షోపన్యాసం చేస్తూ, ఆరోగ్య శాఖామంత్రి మొదలుకొని ఆశావర్కర్ల వరకు ఎవరి పని వారు అంకితభావంతో పనిచేస్తేనే ప్రజలలో నమ్మకం కోల్పోకుండా వుంటామని తెలిపారు. వరలక్ష్మి, సాయిలక్ష్మి, కృపా, నాగమణి, సురేఖలను ఘనంగా సన్మానించారు. సుశీలమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.



## భూసార పరీక్షలు తప్పనిసరి: రమణారావు

పామూరు, మేజర్‌న్యూస్: రైతులు నేలలో లభ్యమయ్యే పోషకాలపై అవగాహన పెంచుకోవడం వలన ఏ నేలలో ఏ పంట వేస్తే మంచి దిగుబడులు వస్తాయో తెలుసుకొని పంటలు వేయడం వలన ఆశించిన దిగుబడులు సాధించవచ్చని కనిగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు ఈవి రమణారావు అన్నారు. మంగళవారం మండలంలోని దూబగుంట రైతు భరోసా కేంద్రం పరిధిలో 60 మట్టి నమూనాలు సేకరణ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి 1058 మట్టి నమూనాలు సేకరించాలని జిల్లా వ్యవసాయ అధికారులు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అందులో భాగంగా ప్రతి రైతు భరోసా కేంద్రం పరిధిలో 60 మట్టి నమూనాలు సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల వ్యవసాయ అధికారి కె.రాధ, ఏఈఓ నగేష్, విఏఏ అవినాష్, మాజీ సర్పంచ్ పోతురాజు వెంకట్రావు, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# మనం ప్రజా సేవకులం

**మొదటి పేజీ తరువాయి** అలాంటిదేమి లేదని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ స్పష్టం చేశారు.

**అధికారంలో ఉన్నా పనులు జరగడం లేదు: జనసేన కార్పొరేటర్ మలగా రమేష్**

ఎన్డీయే కూటమిలో జనసేన భాగస్వామిగా ఉన్నప్పటికీ నా డివిజన్‌లో అభివృద్ధి పనులు జరగడం లేదని 38వ డివిజన్ జనసేన కార్పొరేటర్ మలగా రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. తమ డివిజన్‌లో అభివృద్ధి పనుల విషయాలను అనేక మార్లు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ప్రజల చేత ఎన్నుకోబడ్డ కార్పొరేటర్లం మేము, డివిజన్‌లో అభివృద్ధి పనులు జరగకపోతే తమను నిలదీస్తారని అన్నారు. కోర్టు క్లియరెన్స్ ఇచ్చినప్పటికీ అభివృద్ధి పనులు ప్రారంభించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. తమ డివిజన్‌పై వివక్ష తగదని జనసేన కార్పొరేటర్ మలగా రమేష్ కౌన్సిల్‌లో సూటిగా మాట్లాడారు. దానికి ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సమాధానం ఇచ్చారు. కమిషనర్‌కు పలు సూచనలు చేశారు. అందరికి సమానంగా పనులు కేటాయింపులు జరిగేలా చూడాలని, సమిష్టిగా ఒంగోలు అభివృద్ధికి పాటుపడాలని సూచించారు.

**టైం పాస్ చేస్తే కుదరదు: ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**

ప్రతీ నెల జీతాలు తీసుకుంటూ పనులు చేయకుండా టైం పాస్ చేస్తే కుదరదని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ హెచ్చరించారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావొస్తున్నా ఒంగోలులో పారిశుద్ధ్యం ఇంకా అధ్వానంగా ఉందన్నారు. డివిజన్‌లో పని చేసే పారిశుద్ధ్య కార్మికులు విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తున్నారు. ఎక్కడ మస్టర్లు వేస్తున్నారు...? వారు ఎక్కడ పని చేస్తున్నారో...? కూడాని తెలియని పరిస్థితి. వర్క్ ఇన్‌స్పెక్టర్లు తప్పని సరిగా పనులుపై నిత్య పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ఒంగోలులో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. ఈ క్రమంలో నిర్ణీత గడువులో పనులు మొదలు పెట్టని కాంట్రాక్టర్లను హెచ్చరించండి, మారని పక్షానా ఆయా కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని కమిషనర్‌కు సూచించారు. అదే విధంగా ఒంగోలులో త్రాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు గుండ్లకమ్మ నుండి ఒంగోలుకు పైప్ లైన్‌ను పూర్తి చేసేందుకు అమృత



స్కీం-2 నుండి నిధులు కేటాయింపులు జరుగుతాయని, త్వరలోనే పనులు పూర్తి చేసి ఒంగోలులో ప్రతీ రోజు త్రాగు నీరును అందిస్తామని తెలిపారు. శివారు ప్రాంతాల్లో త్రాగు నీరు సమస్య ఉంటే ట్రాక్టర్ల ద్వారా సరఫరా చేయాలని సూచించారు. ఒంగోల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా నగర అభివృద్ధే ధ్యేయంగా ప్రజలకు జవాబిదారిగా ఉంటూ కార్పొరేటర్లు, మున్సిపల్ యంత్రాంగం సమన్వయంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే దామచర్ల సూచించారు.

**మున్సిపల్ యంత్రాంగం బాధ్యతగా పని చేయాలి: ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్**

మున్సిపల్ యంత్రాంగం బాధ్యతగా పని చేయాల్సిన అవసరం ఉందని, కార్పొరేటర్లతో సమన్వయంగా ఉంటూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ముందుగా సాగాలని సూచించారు. సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలోని ఉన్న ఒంగోలులో డివిజన్లలో అభివృద్ధి పనులు ముమ్మరం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, వైసిపి కార్పొరేటర్లు, మున్సిపల్ అధికార, సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com






## చదువుల తల్లికి అరుదైన సన్మానం

ఒంగోలు, మేజర్‌న్యూస్: 2024 -2025 విద్యా సంవత్సరంలో 10వ తరగతి ఫలితాలలో 595 మార్కులు సాధించి ప్రకాశం జిల్లాలో ప్రథమ స్థానం, రాష్ట్రంలో తృతీయ స్థానంలో నిలిచిన ఆలకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పుట్టా వెంకట భార్గవిని స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ సన్మానించి, అభినందించి, ప్రోత్సాహకాన్ని అందించారు. టంగుటూరు గ్రామం అంబేద్కర్ నగర్‌లోని కీ.శే.బొడ్డు నరసింహ మెమోరియల్ హాల్ నందు స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ గౌరవ సలహాదారులు, ఆదాయ పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ బొడ్డు వెంకటేశ్వర్లరావు పుట్టా వెంకట భార్గవిని, ప్రధానోపాధ్యాయుడు వాకా వేంకటేశ్వర రెడ్డిని, ఆలం రామారావు, బుడుగు వేణు, ఉపాధ్యాయులను, పాఠశాల కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి రూ.10వేలు నగదు ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, యువకులు స్ఫూర్తి సంస్థ ఆర్.ఎం.పీ.లు, స్ఫూర్తి ప్రతినిధులు విద్యార్థిని పుట్ట వెంకట భార్గవిని అభినందించారు.

## నాగమల్లేశ్వర రావు కుటుంబానికి రూ.4 లక్షలు చెక్కు అందజేత



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఈదుమూడి గ్రామంలో ఈనెల 4వ తేదీ పొలంలో గొర్రెలు కాపు కాస్తున్న కొండేపి నాగమల్లేశ్వరరావు మీద పిడుగు పడి మరణించారు. అయితే మంగళవారం సంతనూతల పాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయకుమార్ వారి స్వగ్రామానికి వెళ్లి ప్రభుత్వం తరుపున మంజురైనా 4లక్షల రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, తహసీల్దార్ ప్రవీణ్, మండల పార్టీ అధ్యక్షులు తెళ్ళ మనోజ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జి కాకర్ల లక్ష్మి వరప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షులు కుర్ర వీరాంజనేయులు, పార్లమెంట్ ఎస్సి సెల్ సెక్రటరీ రంపతోటి అంకారావు, కొండ్రగుంట రంగారావు, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు తెలగాతోటి జాన్సన్, నాగేశ్వరావు, ఆళ్ళ ప్రేమ్ చంద్, అధికారులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నగరోత్సవం



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని రమణాలవారిపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గోవిందమాంబ సమేత విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నగరోత్సవం వెంకట్రావు ప్రసాద్ ఎల్లమ్మ దంపతులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. దార్ల వెంకట శ్రీనివాసచారి బృందంచే వీరంగం శరభలు కొట్టారు. ఈ సందర్భంగా స్వామివారు రమణాలవారిపాలెం గ్రామంలోని ప్రధాన పురవీధుల్లో తప్పెట్లు మేళతాళాలతో స్వామివారి ఊరేగింపు కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు వారు పోసి స్వామివారికి కొబ్బరికాయలు కొట్టి హారతులు ఇచ్చారు. నగరోత్సవానికి స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో సామంతపూడి శివ, శ్రీను, సుబ్రహ్మణ్యం, పరమేశు చిన్నబ్బాయి, సత్యం రమణయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి: బొమ్మనబోయిన వెంగయ్య



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం గ్రామ కమిటీలు కార్యకర్తలు సైనికుల్లా పని చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య అన్నారు. టిడిపి సంస్థాగత ఎన్నికల్లో భాగంగా అధిష్ఠానం పిలుపుమేరకు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాల ప్రకారం మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య అధ్వర్యంలో మండలంలోని కోవిలం పాడు గ్రామపంచాయతీ టిడిపి కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోవిలంపాడు గ్రామకమిటీ అధ్యక్షుడుగా అమడసాని బాలకేశవరెడ్డి, ఉపాధ్యక్షుడుగా రుసుం ఖాజావలి, ప్రధానకార్యదర్శిగా షాలేంరాజు, బూత్ కమిటీ కన్వీనరుగా ముప్పాళ్ల నరసింహరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెంగయ్య, పలువురు నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం గ్రామకమిటీల ప్రతినిధులు గ్రామాల్లో నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసుకుని పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి ప్రజల సంక్షేమానికి చేస్తున్న కృషిని గ్రామాల్లో ప్రజలకు విస్తృతంగా వివరించాలని అంతేకాకుండా గ్రామాల్లో ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని అవసరమైన పక్షంలో మండల నాయకులకు తెలియజేయాలని గ్రామ కమిటీలు టిడిపి బలోపేతానికి కృషిచేయాలని అన్నారు. నూతన కమిటీ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బి.వెంగయ్య, క్లస్టర్ ఇంచార్జి యన్.సి. మాలకొండయ్య, నాయకులు గుంటిమ దుగు శ్రీనివాసవర్మ, ఏ.రామకృష్ణంరాజు, బత్తుల వెంకటాద్రి, హస్తి వీరాంజనే యులు, కె.వెంకటకొం డయ్య, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# నల్ల బర్లీ పొగాకు చెక్కులు దగ్ధం



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: నల్లబర్లీ పొగాకు చేయాలని మండలంలోని కండ్లగుంట గ్రామ పొగాకు రైతులు మంగళవారం నాగులుప్పలపాడులోని ఇంకొల్లు రోడ్డువద్ద పొగాకు చెక్కులను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పొగాకు రైతులు మాట్లాడుతూ ఈ ఏడాది అనేక ప్రయివేట్ కంపెనీలు ఎన్ని మిలియన్లు పొగాకు పండించిన కొనుగోలు చేస్తామని రైతులను ప్రోత్సహించి రైతులచేత సాగు చేయించారు తీరా పంట మొత్తం చేతికి వచ్చిన తరువాత చెక్కులు కట్టి అమ్మకానికి సిద్ధం చేయగా నాణ్యత తక్కువగా ఉందని చెక్కులు తిరిగి కట్టాలని కంటి సాకులతో రైతులకు ఇబ్బందికి గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు పలుమార్లు రైతుసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు తద్వార ప్రభుత్వం దిగివచ్చి పొగాకు కొనగోలు కంపెనీల ద్వార చేయిస్తామని మానిటరింగ్ కమిటిని ఏర్పాటు చేసారు కాని నేటికి కొనుగోలు ప్రారంభించలేదు. దాంతో రైతులు పండించిన పంటను నిల్వచేసుకేనేందుకు వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆందోళనకు దిగారు ఎకరానికి 1.50 వేలు పెట్టుబడి పెట్టి కూలీలకు కూడ డబ్బులు ఇవ్వలేని పరిస్థితి నేలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. కండ్లగుంట గ్రామానికి చెందిన పాలపర్తి సతీష్ 12 ఎకరాలు కౌలు తీసుకొని ఎకరానికి 1.50 లక్షలు పెట్టుబడి పెట్టడం జరిగిందని తెలిపారు. తీరా పంట చేతికి వచ్చిన తరువాత చెక్కులు కట్టగా నాణ్యతలేదని ప్రోత్సహించిన ప్రయివేట్ కంపెనీలు కుంటి సాకు చూపి తిరస్కరించారని దాంతో కూలీలకు కూడ డబ్బులు ఇవ్వలేని పరిస్థితిలో ఏమిచేయాలో అర్థంకాని పరిస్థితుల్లో పొగాకు చెక్కులను నాగులుప్పలపాడు తీసుకువచ్చి దగ్ధం చేసి నిరసన తెలిపానన్నార్ ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి కంపెనీల చేత నల్లబర్లీ పొగాకును కొనుగోలు చేయించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కండ్లగుంట గ్రామ బర్లీ పొగాకు రైతులు పాల్గొన్నారు.

# అజీజ్ ఆధ్యాత్మిక సాహిత్య సేవలు మరువలేనివి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఇటీవల దివంగతులైన షేక్ అజీజ్ సంస్మరణ సభ శ్రీ నాగినేని నరసింహారావు మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు మిడసల మల్లికార్జున రావు ఆధ్వర్యంలో స్థానిక సీవీయన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ ఆవరణలో జరిగింది. తొలుత వివిధ రంగస్థల, సాహిత్య సంస్థల ప్రతినిధులు, విశ్రాంత ఉద్యోగులు ఆయన చిత్రపటానికి పుష్ప మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమానికి విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యదర్శి మిరియాల వెలుగొండయ్య అధ్యక్షత వహించారు. ఈ సభలో శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవాసమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు మాట్లాడుతూ ఇస్లామ్, హిందూ మత ధర్మాలకు సమ ప్రాధాన్యత నిచ్చి ఇటు మసీదుల్లోను, అటు దేవాలయాల్లోను పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా సంగీత సాహిత్య పౌరాణిక నాటక రంగ కార్యక్రమాల నిర్వహణలో తన వంతు చేయూత నందించిన ఆధ్యాత్మిక సాహిత్య రంగ సేవకులు షేక్ అజీజ్ నేటి తరానికి ఆదర్శప్రాయులని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబివిన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఈదుపల్లి గుర్నాథరావు, కోడూరు రాధాకృష్ణలు, క్లబ్ ఉపాధ్యక్షులు రామిరెడ్డి నితిన్ రెడ్డి, కోశాధికారి ఆరిగ వీర ప్రతాప్, కార్యవర్గ సభ్యులు కరేటి కిరణ్ బాబు, నాగినేని మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి, కనుమాల రాఘవులు, లలిత కళా అకాడమీ అధ్యక్షులు డాక్టర్ సంత వేలూరి కోటేశ్వరరావు, వివిధ సంస్థల ప్రతినిధులు మేడబలిమి సాంబశివరావు, అంగలకుర్తి ప్రసాద్, షేక్ మహబూబ్ జాన్ కొప్పోలు వెంకటేశ్వర్లు, గుంటూరు సత్యనారాయణ, పెద్దిశెట్టి సుబ్బారావు అయినంపూడి నరసింహం, అజీజ్ కుమా రులు షేక్ షబ్బీర్, షేక్ మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈశ్వరమ్మ డే వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం సత్యసాయి సేవా సమితిలో సత్యసాయిబాబా మాతృమూర్తి ఈశ్వరమ్మ డే (వర్ధంతి) వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణ హాస్పిటల్, ప్రజా వైద్యశాలలోని రోగులకు పాలు,పండ్లు,బ్రెడ్ లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సమితి కన్వీనర్ ఎస్వీ కిషోర్ ,గ్రామీణ సత్యసాయి సేవా సంస్థల జిల్లా కో ఆర్డినేటర్ తుమ్మల శ్రీనివాసరావు, ఆధ్యాత్మిక కో ఆర్డినేటర్ వెంకన్న, కోకి కృష్ణారెడ్డి, చంద్రారెడ్డి, సుబ్బారావు, ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే సమావేశంలో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

బాపట్ల, మేజర్‌న్యూస్: గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని శంకరన్‌హాల్‌లో గుంటూరు నిజాం పట్నం కనెక్టివిటీ ప్రాజెక్ట్ (గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ) కు సంబంధించిన సమావేశంలో అధికారులతో బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్,వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ సీతానవమి వేడుకలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: సీతమ్మ వారి పుట్టిన రోజు వేడుకలను నెహ్రూ బజారులోని పాండురంగ స్వామి గుడిలో ఎంతో భక్తి శ్రద్ధలతో మహిళలందరూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీతామాతను ఆదర్శం గా తీసుకుని ఎలా ఉండాలో కుటుంబ విలువలని పిల్లల కు ఎలా మనము తెలియజేయాలన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడుల గురించి, సమాజ శ్రేయస్సు కోసం మహిళలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమాన్ని విశ్వహిందూ పరిషత్ మార్కాపురం జిల్లా దుర్గా వాహిని సంయోజక గోళ్ళ అపర్ణ నిర్వహించారు. కార్యక్రమానికి గుంటక వన జాక్షి గోళ్ళ వరలక్ష్మమ్మ ,పూసల ప్రసన్న, నారాయణ లావణ్య, రాధా రాణి, ఊటుకూరి గృహలక్ష్మి, తడికమల్ల జయశ్రీ, శాసనాల సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గొట్టిపాటి కమల్ కిషోర్ జన్మదిన వేడుకలు



అద్దంకి, మేజర్‌న్యూస్: పట్టణంలోని పోతురాజు గండి వద్దగల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోదరుడు దివంగత నేత కిషోర్ తనయుడు కమల కిషోర్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, చాగంటి శివప్రసాద్, యర్రాకుల రామాంజనేయులు,నర్రా శివకృష్ణ, నరేష్, రసూల్, మీరావలి, తదితరులు పాల్గొన్నారు.

# 'బంగారు బాల్యం'తోనే చిన్నారుల జీవితాల్లో వెలుగులు: కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: బంగారు బాల్యంతోనే చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపవచ్చునని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా సూచించారు. బంగారు బాల్యం పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చెయ్యబడిన గిద్దలూరు నియోజకవర్గం రాచర్ల మండలం ఇటీవల బంగారు బాల్యం సర్వే పూర్తి చేశారు. సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాచర్ల మండలంలోని 380 మందిని గుర్తించారు. వారి కుంటుంబంలకు అవసరమైన స్థితిగతులను తెలుసుకొని వారిని తిరిగి స్కూల్‌లో జాయిన్ చెయ్యడానికి సంబంధింత అధికారులకు ఆదేశాలు జారీ చేసియున్నారు. అలాగే వారికీ అవసరమైన వనరులు సమకూర్చేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చియున్నారు. ఈ సర్వేలో చాలా మంది వికలాంగుల పిల్లలు ఉన్నందున వారికీ విల్ చైర్స్, త్రి సైకిల్ ను బిబిసమకుర్చవలసినదిగా ఏడి డిసేబుల్ వెల్ఫేర్ అధికారిని ఆదేశాలు ఇచ్చియున్నారు. అలాగే త్వరగా జరగబోయే బంగారు బాల్యం నెల రివ్యూ మీటింగ్ నందు జిల్లా అధికారులకు జిల్లా వ్యాప్తంగా బంగారు బాల్యం సర్వేపై తగిన సూచనలు తెలియజేస్తాను అని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారిత అధికారిణి పి. సుధా మారుతి, జిల్లా బాలల సంరక్షణ అధికారి పి. దినేష్ కుమార్, డిఆర్‌సి నోడల్ ఆఫీసర్ గిరిదర్ శర్మ, ఎన్జీవో సునీల్, డిఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## పొదిలిలో 5 సెకన్లు కంపించిన భూమి

### భయాందోళనకు గురైన ప్రజలు

పొదిలి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా పొదిలిలో 5 సెకండ్ల పాటు భూమి కనిపించడంతో పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ఒక్కసారిగా ఇల్లు ఊగినట్టు ఉండటంతో, గృహాలలో ప్లేట్లు, గ్లాసులు కింద పడటంతో ఆందోళన చెందారు. పట్టణ ప్రజలు ప్రమాదం ఏమైనా సంభవిస్తుందోనని ఇళ్లల్లో నుండి భయపడి పరుగులు తీశారు. పొదిలి పట్టణంలో ఈ



మధ్యకాలంలో ఇది సుమారు మూడుసార్లు భూకంపం రావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇస్లాంపేట, ప్రకాష్ నగర్ ఎస్ వి.కే.పి కాలేజీ ప్రాంతాలతో పాటు, పలుచోట్ల భూమి కంపించినట్లు ఆయా ప్రాంతాల వాసులు తెలిపారు. ఎటువంటి ప్రమాదం చోటు చేసుకో పోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## క్రీడలతో ఒత్తిడి మాయం

### పోలీస్ పెరేడ్‌లో నూతన టెన్నిస్ కోర్ట్‌ను ప్రారంభించిన ఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: పోలీస్ అధికారులు, సిబ్బంది ఫిట్‌నెస్ కొరకుఒత్తిడిని తగ్గించుకోవడానికి మంగళవారం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు నూతనంగా నవీకరించిన టెన్నిస్ కోర్ట్‌ను జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రారంభించారు. ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిత్యం ఒత్తిడికి గురయ్యే సిబ్బందికి శారీరక, మానసిక ఉల్లాసం ఎంతో అవసరమని, ఈ నవీకరించిన టెన్నిస్ కోర్ట్ పోలీసు సిబ్బందికి ఒక మంచి విరామ ప్రదేశంగా ఉపయో గపడుతుందన్నారు. అధికారులు మరియు సిబ్బంది తమ సహచరులతో కలిసి ఆడుతూ తమలోని ఒత్తిడిని తగ్గించుకోవచ్చునని, అంతే కాకుండా, వారి మధ్య స్నేహబంధాన్ని మరింత బలపరుస్తుందని, జట్టుకృషిని ప్రోత్సహిస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఆర్ఐలు రమణ రెడ్డి, సీతారామిరెడ్డి,



ఏఆర్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమర్ధవంతంగా కిషోర్ వికాసం అమలు

చీమకుర్తి, మేజరన్యూస్: స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మద్దిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్., సీడీపీవో పి.ఆర్. ఇవాంజెలిన్ మాట్లాడుతూ కిషోరి వికాసం కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేయాలని పేర్కొన్నారు మద్దిపాడు ప్రాజెక్టు సీడీపీవో పి. ఆర్.ఇవాంజెలిన్ ఆధ్వర్యంలో చీమకుర్తి మండలం లో మహిళా శిశు సంక్షేమ శాఖ రూపొందించిన కిషోర్ వికాసం వేసవిశిక్షణ కార్యక్రమాల



ప్రణాళికను అంగన్వాడి కార్యకర్తలు పక్కాగా అమలు చేయాలన్నారు ఈనెల 2 నుంచి జూన్ 10 వా తేదీ వరకు అన్ని కేంద్రాల్లో ప్రణాళికలో సూచించ నా కార్యక్రమాలను తప్పకుండా పాటించాలని సూచించారు బాలల హక్కులు రక్షణ ఫోక్స్ చట్టం గురించి అవగాహన కల్పించాలన్నారు కౌమార దశలో రక్తహీనత బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆడపిల్లల పట్ల లింగ వివక్ష అసమానతలు ఉన్నత విద్య నైపుణ్యాలు కెరీర్ మార్గదర్శకత్వం సైబర్ నేరాలు ఆర్థిక అంశాల నిర్వహణ పొదుపు సాధికారత శారీరక వ్యాయామం క్రీడలు ఆటలు ప్రాముఖ్యత బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ట భావాలు నివారణ పై మహిళా సంరక్షణ కార్యదర్శిలు ఐసిడిఎస్ సూపర్వైజర్స్ ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు సంబంధిత అధికారులు అవగాహన కల్పించాలన్నారు ప్రతి మంగళవారం శుక్రవారం జూన్10వ తేదీ వరకు అన్ని సచివాలయాల్లో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించబడును అని తెలియజేశారు. మంగళవారం చీమకుర్తి సెక్టార్ లోని రెడ్డి బజారు విద్యానగర్ సచివాలయాల్లో కిషోర్ వికాసం సమ్మర్ స్పెషల్ క్యాంపెయిన్ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ఏఎన్ఎం ఎం ఎస్ కే అంగన్వాడీ కార్యకర్తలు కిషోర్య బాలికలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## 20న జరిగే కార్మిక జాతీయ సమ్మె జయప్రదం చేయండి

కనిగిరి, మేజర్‌న్యూస్: ఈనెల 20న జరిగే కార్మిక జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు పిసికేశవరావు కోరారు. కనిగిరి పట్టణంలోని సుందరయ్య భవనంలో మంగళవారం సాయంత్రం సిఐటియు మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక కర్షక కష్టజీవులకు వ్యతిరేకంగా అనుసరిస్తున్న నిరంకుశ విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఈనెల 20న సార్వత్రిక సమ్మె చేయడం జరుగుతుందన్నారు. త్యాగాలతో సృష్టించకున్న ప్రభుత్వ రంగ సంస్థలనీటిని మోడీ ప్రభుత్వం అడ్డగోలుగా కార్పొరేట్లకు కట్టబెడుతుందని ఈపాటికే పోర్టులు, విమానాశ్రయాలు,కొన్ని




ప్రభుత్వ రంగ సంస్థల్లో వాటాల అమ్మకం జరిగిందన్నారు. పోరాటాలతో కార్మిక వర్గం సాధించుకున్న హక్కులు చట్టాలను నిర్వీర్యం చేసి నాలుగు కోడ్లు గా కుదించారని విమర్శించారు. కార్మికుల సమస్యల సాధన కోసం ఐక్యంగా పోరాటం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు నరేంద్ర, సిహెచ్ ప్రసాద్, ఏడుకొండలు, ప్రసన్న, శాంతకుమారి, యు.పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## రక్షిత మంచినీటి పథకం ప్రారంభం ఎప్పుడో..



చీమకుర్తి, మేజర్‌న్యూస్:2019లో రూ.62కోట్లతో రామతీర్థం జలాశయం నుండి చీమకుర్తి పట్టణ ప్రజలకు మంచి నీరు ఇవ్వడానికి చేపట్టిన రక్షిత మంచినీటి పథకం ముందుకు సాగలేదు. గత ప్రభుత్వంలో టెండర్లు పిలిచింది. కాంట్రాక్ట్‌ను నాగార్జున కనుస్ట్రక్షన్ కంపెనీ కి దక్కింది. తహసిల్దార్ కార్యాలయంలో ఓవర్ హెడ్ ట్యాంకును, ప్రభుత్వ హైస్కూల్లో మరో ఓవర్ హెడ్ ట్యాంక్ ను, గరిక మెట్టలో సంపును ఏర్పాటు చేసేందుకు పనులు ప్రారంభించారు. పనులు ప్రారంభించిన కొన్ని నెలలకే పనులకు రాజకీయ గ్రహణం పట్టింది. దీంతో ఓవర్ హెడ్ ట్యాంకు పనులు ఎక్కడికి అక్కడే నిలిచిపోయాయి. ఆ తర్వాత నిర్మాణ వ్యయం పెరగడంతో కాంట్రాక్టర్ ఎవరు ముందుకు రాలేదు. దీంతో ఎక్కడికక్కడే నిర్మాణ పనులు అక్కడనే ఆగిపోయాయి. చీమకుర్తిలో మంచినీటి కొరత తీరాలంటే పాలకులు దీని పై దృష్టి పెట్టాల్సి ఉంది.జలాశయం ద్వారా కనిగిరి,కందుకూరు తదితర ప్రాంతాలకు త్రాగునీరు ఇస్తున్నారు. కానీ 7 కి.మీ.దూరంలో ఉన్న చీమకుర్తి పట్టణా నికి త్రాగునీరు ఇవ్వలేకపోవడం పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం ప్రస్తుత ప్రభుత్వం ఈపథకం పై దృష్టి పెట్టి,తిరిగి రక్షిత మంచినీటి పథకం పనులు ప్రారంభం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## భగవాన్ బాబా వారి మాతృమూర్తి ఈశ్వరమ్మ వర్ధంతి



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపురం పట్టణంలోని ఎన్ఎస్ నగర్ లో వెలసిన శ్రీభగవాన్ సత్యసాయి బాబా మాతృమూర్తి ఈశ్వరమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని సత్యసాయి బాబా సేవ సమితి వారు జిల్లా హాస్పిటల్ నందు ఇన్ పేషెంట్స్ అవుట్ పేషెంట్స్‌లకు పులిహోర ప్యాకెట్ల లు బిస్కెట్లు బ్రెడ్ పండ్లు ఫలహారము పంపిణీ చేశారు. అనంతరం దేవస్థాన కన్వీనర్ గంట రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పాల్గొని భగవాన్ బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులు పొందవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సూపర్డెంట్ సిహెచ్ సుబ్బారావు డాక్టర్ విజయ బాబు. గోనుగుంట్ల శ్రీధర్ బాల చెన్నయ్య మునిస్వామి రూపేష్ కన్వీనర్ ఘంటా రామకృష్ణారెడ్డి పలువురు సాయి భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ పట్టాభిరాముల వారి దేవాలయ వార్షికోత్సవ కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే అన్నారి



మార్కాపురం, మేజర్‌న్యూస్: బేస్తవారిపేట మండలం జె.సి.అగ్రహార గ్రామంలో శ్రీశ్రీశ్రీ పట్టాభిరాముల వారి దేవాలయ 9వ వార్షికోత్సవ కల్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైస్సార్సీపీ సమనవ్యకర్త అన్నా రాంబాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వేసవి శిక్షణ తరగతులు

సంతమాగులూరు, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన సంత మాగులూరు శాఖ గ్రంధాలయంలో ఎనిమిదవ రోజు వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులను నిర్వహించారు ఈ కార్యక్రమంలో 20మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నట్లు గ్రంథ పాలకులు బాదం విజయభాస్కర్ రెడ్డి తెలిపారు.



## కిషోర్ బాలికలకు వేసవి శిక్షణ తరగతులు



రేపల్లె, మేజర్‌న్యూస్: కిషోరి బాలికల వికాసం వేసవి శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని రేపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి సుచిత్ర సూచించారు. మంగళవారం రేపల్లె మండలం లోని తుమ్మల గ్రామం నందు ఏర్పాటుచే సిన కిషోర్ వికాస్ సమ్మర్ క్యాంపును ఆమె పరిశీలించారు అనంతరం టిడిపిల మాట్లాడుతూ బాపట్ల జిల్లా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో రేపల్లె ఐసీడీస్ ప్రాజెక్ట్ పరిధిలో గల రేపల్లె మండలం, నగరం మండలం రేపల్లె మున్సిపాలిటీ ల నందు కిషోరి వికా సం సమ్మర్ కాంపెయిన్ ను అన్ని గ్రామాలలో నిర్వహించటం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఋతు క్రమం పరిశుభ్రత, ఆరోగ్యం శ్రేయస్సు మొదలగు అంశాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్పి నాంచారమ్మ,ఎస్ సువర్ణ, మహిళసంరక్ష కార్యదర్శిఎం వెంకరమణ, యానిమేటర్ ఎం పద్మ, అంగన్వాడి కార్యకర్తలుకిషోరి బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరకొండ క్షేత్రం అభివృద్ధికి దాతల విరాళాలు



అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన సింగరకొండ క్షేత్రం అభివృద్ధికి దాతలు విరివిగా విరాళాలు అందిస్తున్నారు. ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం పరిధిలో గల మారుతి భవన్ రూము ఆధునీకరణకు అద్దంకి పట్టణానికి చెందిన నాగసూరి హనుమత్ ప్రసాద్ ధర్మపత్ని పుష్పావతి 1,25,000 విరాళాన్ని ఆలయ సహాయ కమిషనర్ తిమ్మానాయుడికి అందించారు. అదే విధంగా మారుతి ఫ్యాషన్స్ ప్రొప్రైటర్ షేక్ రఫీ భార్య సైదాబీ 1,25,000 విరాళాన్ని, మేడగం అంజిరెడ్డి ధర్మపత్ని వెంకటరాజ్యం కుమారుడు శివ ప్రసన్నారెడ్డి కుమార్తె దివ్య హారిక లు 1,25,000 విరాళాన్ని ఆలయ సహాయ కమిషనర్ తిమ్మానాయుడుకు అందజేశారు. స్వామివారి రాతి ముఖ మండప నిర్మాణానికి అద్దంకి పట్టణానికి చెందిన మేకా వెంకటేశ్వర్లు అల్లుడు ధర్మవరపు భాస్కరరావు ధర్మపత్ని సుజాత తరపున రూ 1,01,116 /- లు విరాళంను సహాయ కమిషనర్ తిమ్మా నాయుడుకు అందించి తగు రసీదు పొందారు.

## 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఈనెల 20వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో ఆశా కార్యకర్తలు సమ్మెలో పాల్గొంటున్నట్టు సిపిఎం మండల కార్యదర్శి విమోజేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ సమ్మె చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు కూడా పెంచాలని డిమాండ్ చేశారు కార్మికుల నష్టం కలిగించి కార్పొరేట్లకు ప్రయోజనం కలిగించే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఈ డిమాండ్లో తెలియపర అని తెలిపారు రైతులకు కూలీలకు నష్టం కలిగించే వ్యవసాయ చట్టాలు సవరణలను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 20వ తేదీన జరిగే సమ్మెలో కార్మికులు రక్షకులు కోట్లాదిమంది పాల్గొంటారని మరోసారి గుర్తు చేశారు ప్రజా వ్యతిరేక విధానాలు అవనమేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఈ సమ్మె ఒక గుణపాఠంగా అవుతుందని మరోసారి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆశా కార్యకర్తలు కలిసి సమ్మె నోటీసును ప్రాథమిక వైద్యాధికారిణి కావ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రమాదేవి, నాగేశ్వరి, మాధురి, కళ్యాణి పాల్గొన్నారు.

# గిరిజనులకు మంచినీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలం లోని చెంచు గిరిజనులకి బియ్యం, దుస్తులు కొమరం భీమ్ గిరిజన సంఘం గౌరవ అధ్యక్షులు వై.ఆశీర్వాదం చేశారు. కురవ చెంచు గూడెంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై.ఆశీర్వాదం జిల్లా కలెక్టర్, అధికారులకు మనవి చేశారు. దోర్నాల మండలం పరిధిలో ఉన్న నందిగూడెం సమీపాన ఎర్ర గురవ చెంచులకు మూడు క్వింటాళ్ల బియ్యాన్ని బట్టలను కొమరం భీం ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై ఆశీర్వాదం. ఎస్సీ ఎస్టీ, బిసి మైనార్టీ రాష్ట్ర కన్వీనర్ పి.మల్లికార్జున వారి ఆధ్వర్యంలో చెంచు గిరిజనులకు బియ్యం బట్టలు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం గౌరవ అధ్యక్షులు ఆశీర్వాదం మాట్లాడుతూ ఎర్రగురవలో ఉన్న చెంచుల కు త్రాగటానికి నీళ్లు లేక వర్షపు నీరు గుంతల్లో మురికి నీరు తాగుతున్నారని స్థానికంగా ఉండే రెండు బోర్లు చెడిపోయి రెండు సంవత్సరాలు కావస్తున్న అక్కడ నివాసం ఉన్న చెంచులను ఏ అధికారి పట్టించుకోవట్లేదని చెంచు గిరిజనులు వాపోయారు. ఆ గూడెంలో ఇప్పటికీ చెంచు లు పూరి గుడిసెలలో వన్య మృగాల అడవి జంతువులు మధ్యన జీవిస్తున్నారని. జిల్లా అధికారులకు సమస్యల గురించి చెప్పిన ఏమాత్రం పట్టించుకోవట్లేదని చెంచు గిరిజ నులు వాపోయారు. తక్షణమే ప్రకాశం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు దోర్నాల మండల తాసిల్దార్. గ్రామపంచాయతీ అధికారులు చెంచు గిరిజనులకు నీటి సమస్య పరిష్కరించాలని. అధికారులు వారికి తక్షణమే న్యాయం చేయవల సిందిగా మనవి చేస్తున్నామన్నారు. కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం కుడుముల, వెంకటేశం, గురవయ్య, పి.గాబ్రెల్, పి.కిరణ్, నాగయ్య, అచ్చరెడ్డి, చెంచు గిరిజన యువత మహిళలు పాల్గొన్నారు.

## తాగునీటి పైప్‌లైన్‌కు ఎరిక్షన్ భూమి పూజ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాల గ్రామంలోని సుందరయ్య కాలనీలో త్రాగడానికి మంచినీళ్లు లేక ఇబ్బంది పడటంతో టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుకు నీటి సమస్య గురించి కూటమి నాయకులు వివరించారు. వెంటనే స్పందించి అయినముక్కల గ్రామ సమీపంలోని పశువుల హాస్పిటల్ దగ్గర నుండి సుందరయ్య కాలనీకి త్రాగునీరు పైపులైను ఏర్పాటుకు టిడిపి ఇన్చార్జ గూడూరి ఎరిక్షన్ బాబు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక, ఎంపీడీవో నాసర్ రెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వర రావు, కూటమి నాయకులు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు యేర్వు మల్లికార్జున రెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, జనసేన మండల కన్వీనర్ కేతి వెంకట మురళి, బోళ్ల బాలకృష్ణ, దొడ్డ శేషాద్రి, చంటి, ఈదర మల్లయ్య, తంగిరాల చెన్నారెడ్డి, పొందుగుల కోటిరెడ్డి, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులతో కదిరి పార్ధసారధి




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ప్లస్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతూ ఇటీవల ఫలితాల్లో ఉత్తీర్ణతై ఎక్కువ మార్కులు సాధించడానికి ప్రత్యేకంగా చదువుకునుచున్న విద్యార్థులతో సోమవారం కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్ధసారధి కలిసి పరీక్షలలో మంచి మార్కులు సాధించినందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పార్ధసారధి మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి మంచి ర్యాంకులు సాధించి కళాశాలకు సిబ్బందికి మంచిపేరు తీసుకు వచ్చినందుకు ప్రత్యేక అభినందనలు తెలుపు తున్నట్లు అదేవిధంగా మరింత ఎక్కువ మార్కు లు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో కదిరి పార్ధసారధి, మూరం కాశిరెడ్డి, నున్న నారాయణ, పియంసి చైర్మన్ యం.మస్తానయ్య, కదిరి రాఘవ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్షయరహిత గ్రామపంచాయతీలకు అవార్డులు ప్రధానం



అద్దంకి, మేజర్‌న్యూస్: క్షయ రహిత గ్రామాలుగా ఎంపికైన మూడు గ్రామపంచాయతీలకు జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ అవార్డులు అందించారు. జిల్లాలో మొత్తం 27 గ్రామపంచాయతీలు ఈ అవార్డులకు ఎంపికయ్యాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 10 నుంచి మార్చి 20 వరకు అన్ని గ్రామపంచాయతీల్లో సర్వేలు నిర్వహించారు. వాటిఫలితాల ఆధారంగా క్షయ రహిత గ్రామపంచాయతీలను ఎంపిక చేశారు. ఈ ప్రక్రియ 2023లో ప్రారంభం అయింది. తొలి ఏడాది 26 గ్రామపంచాయతీలు క్షయరహిత గ్రామపంచాయతీలు ఎంపికయ్యాయి. 2024 సంవత్సరంలో 27 గ్రామపంచాయతీలు ఎంపికైనట్లు జిల్లా క్షయవ్యాధి నియంత్రణాధికారి డాక్టర్ సాధిక్ తెలిపారు. ఇందులో 23 కంచు (తొలిఏడాది) వెండి(రెండేళ్లు వరసుగా) పతకాలకు గాను నాలుగు గ్రామపంచాయతీలు ఎంపికయ్యాయి. అద్దంకి మండలంలో మొత్తం 26 గ్రామపంచాయతీలుండగా మూడు గ్రామపంచాయతీలు ఈఅవార్డులకు ఎంపికయ్యాయి. వీటిలో గోపాలపురం వరుసగా రెండు సంవత్సరాలు ఎంపికై వెండిపతకం అందుకున్నారు. పేరాయపాలెం, ఉప్పలపాడు గ్రామపంచాయతీలు ఈ ఏడాది తొలిసారి క్షయరక్షిత గ్రామపంచాయతీలుగా ఎంపికై రజిత పతకాలను అందుకున్నట్లు ఎంపీడీవో బి సింగయ్య తెలిపారు.



## జనసేన బృందం చలివేంద్రం ఏర్పాటు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల జనసేన నాయకులు దోర్నాలలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటుచేసిన చలివేంద్రంను ఏపీ టూరిజం శాఖ డైరెక్టర్, ఎర్రగొండపాలెం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ పాకనాటి గౌతమ్ రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోటి సుబ్బారావు, చింతకుంట్ల మల్లికార్జున, పెద్ద పండు, చిన్న పండు, పి.సుధాకర్, కె.ప్రసాద్, ఫణి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## 30 లీటర్ల నాటు సారా స్వాధీనం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని వై.చెర్లోపల్లి గ్రామంలోనవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం, ఒంగోలు వారు, ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం.వెంకటరెడ్డి వారి సిబ్బందితో కలిసి దోర్నాల మండలంలోని వై.చర్లోపల్లి గ్రామంలో దాడులు నిర్వహించి 30 లీటర్ల నాటు సారాయిని సీజ్ చేశారు. దాసరి రామయ్య(24) కులం చెంచు, నివాసం నల్లగుంట గ్రామము, దోర్నాల మండలం అను వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కి పంపించడం జరిగింది. ఈ కేసులో మెగావత్ చందు నాయక్ (43) కులం లంబాడి, నివాసం నల్లగుంట్ల గ్రామము దోర్నాల మండలం అనే వ్యక్తిని ముద్దాయిగా చేర్చడం జరిగింది. తదుపరి విచారించి ఈ కేసులో నిందితులను, బెల్లం సప్లై చేసిన వారిని పట్టుకుంటామని తెలియజేశారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వాయల మస్తానమ్మ అధ్యక్షతన బుధవారం మధ్యాహ్నం 2గంటలకు మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీఓ యన్.విజ య తెలిపారు. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు తప్పకుండా హాజరు కావలసిందిగా ఆమె తెలిపారు.

# టిడిపి గ్రామ కమిటీల ఎన్నిక: గూడూరి ఎరిక్షన్‌బాబు

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ ఎన్నికలు మంగళవారం స్థానిక శివ సదనంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ప్రతి కార్యకర్త రాబోయే రోజుల్లో కష్టపడి పనిచేయాలని చెప్పారు. గ్రామ కమిటీ ఎన్నికల్లో పదవులు రానివారు నిరాశ చెందవద్దన్నారు. ఇంకా చాలా పదవులు ఉన్నాయన్నారు. కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలంతా ఏకాభిప్రాయంతో నూతన కమిటీలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. పార్టీ బలోపేతానికి




కృషి చేయాలన్నారు. పెద్ద దోర్నాల మండల పరిధిలోని అన్ని గ్రామాల కమిటీలను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. దోర్నాల గ్రామ పార్టీ అధ్యక్షులుగా పప్పతి సుబ్బారావు, జనరల్ సెక్రెటరీగా పోలిశెట్టి శీను, యడవెల్లి అధ్యక్షులుగా తెల్లమేకల లక్ష్మయ్య, జనరల్ ఏరువా నవీన్, చిన్న గుడిపాడు అధ్యక్షులుగా వల్లపునేని రమణబాబు, జనరల్ సెక్రెటరీ ఏ.రాముడు, చిన్న దోర్నాల అధ్యక్షులు గుండా రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, జనరల్ పాల కిట్టి శ్రీనివాసులు, జమ్మి దోర్నాల అధ్యక్షులుగా పడిదపు ఆదినారాయణ, జనరల్ సెక్రెటరీ నకరకంటి కాశయ్య, కొత్తూరు అధ్యక్షులుగా డి.సుబ్బారెడ్డి, జనరల్ సెక్రెటరీ పాశం నాగరాజు, నల్లగుంట్ల అధ్యక్షులుగా సోమేపల్లి శేఖర్ బాబు, జనరల్ సెక్రెటరీ తిరుపతిరావు, బోడెనాయక్ తండ అధ్యక్షులుగా ధూమావత్ పుల్లె నాయక్, జనరల్ సెక్రెటరీ బాలాజీ నాయక్, కటకానిపల్లె వెంకటేశ్వర్ రెడ్డి, వై.చెర్లపల్లి అధ్యక్షులు బి.రమణారెడ్డిలకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు ఏరువా మల్లికార్జునరెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, రావికింది సుబ్బరత్నం, వల్లపునేని కాశయ్య, కొప్పుల సుబ్బారెడ్డి, దొడ్డ శేషాద్రి, ఈదర మల్లయ్య, ఎస్కే మాబు, రావికింది నరసింహారావు, ఎస్కే బాషా, చంటి, షేక్ ఇస్మాయిల్, షేక్ హర్షద్, గాలి తాతిరెడ్డి, దేవయ్య, జెడ్డా లక్ష్మయ్య, దూదేకుల తుమ్మల్, దూదేకుల దర్గయ్య, అమ్మిరెడ్డి మల్లారెడ్డి, చిట్టె శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: రెవెన్యూ సహాయకులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ప్రమోషన్స్, హెచ్ఆర్ పాలసీ, ఇన్సూరెన్స్‌కై దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని మండల రెవెన్యూ సహాయకుల సంఘం మంగళవారం సమ్మె నోటీసు మండల రెవెన్యూ ఇన్చార్జి తాసిల్దార్ ఎంవి శ్రీనివాసరావుకి అందజేశారు. అనంతరం జిల్లా సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య పాల్గొని మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, నామినీలను వీఆర్ఏలుగా గుర్తించాలని, నైట్ వాచ్మెన్, అటెండర్ పోస్టులు వీఆర్ఏలతో భర్తీ చేయాలని వారన్నారు. ఈ సమస్యలు పరిష్కారం కొరకు ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అందరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ సహాయక యూనియన్ ప్రధాన కార్యదర్శి భోగం వెంకటయ్య, ఎస్కే మాబు, దేవమ్మ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి లబ్ధిదారుడు ఇల్లు నిర్మించుకోవాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వం అర్హులైన పేద ప్రజల కోసం సొంత ఇంటి కల నెరవేర్చే కార్యక్రమంలో భాగంగా ఇల్లు నిర్మించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా మంగళవారం అన్నారు ఈ సందర్భంగా ఆయన మండలంలోని హుస్సేన్ పురం, జిల్లెల్లపాడు గ్రామాల్లో హౌసింగ్ అధికారితో కలిసి హౌసింగ్ లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ప్రతి లబ్ధిదారులు ఈఅవకాశాన్ని వినియోగించుకొని ఇళ్లను త్వరగా నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, హౌసింగ్ అధికారి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 20న జాతీయ సమ్మెకు సమ్మె నోటీసులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: దేశవ్యాప్తంగా ఉద్యోగ కార్మిక సంఘాల జాతీయ సమ్మెలో భాగంగా గిద్దలూరు మండలంలో ఉన్న ఆశా వర్కర్లు, మెప్మా ఆర్పీలు, అంగన్వాడీలు, ఈ నెల 20వ తేదీన సమ్మె చేస్తున్నామని ఆయా ప్రభుత్వ అధికారులకు సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది. సందర్భంగా ఆయా సంఘాల నాయకులు ఎస్.కె ఫాతిమా, జి.విత్రాంతమ్మ, ఎం.సరోజ, ఏ.మున్నా, నూర్జహాన్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను సవరణ చేసి కార్మిక హక్కులను హరించే విధంగా వ్యవహరిస్తుందని అన్నారు. వివిధ ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న స్కీం వర్కర్లకు అందరికీ ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పెన్షన్ అమలు చేయాలని అన్నారు.

## మైనార్టీ ఋణాలకు దరఖాస్తు చేసుకోవాలి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మైనారిటీ ఋణాలకు సంభందించి ఓబిఎంఎంయస్ వెబ్సైట్ నందు దరఖాస్తులు నమోదుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 25వ తేది వరకు అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేసినట్లు ఎంపిడిఓ యల్.బ్రహ్మయ్య ఒకప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మైనారిటీ ఋణాలకు సంభందించి 4స్లాబులుగా విభజించినట్లు మొదటిస్లాబు లక్ష రూపాయలు, రెండవ స్లాబుగా లక్ష నుండి మూడు లక్షలు, మూడవస్లాబుగా మూడు లక్షల నుండి ఐదులక్షల వరకు అదేవిధంగా నాలుగవ స్లాబు కింద ఐదు లక్షల నుండి ఎనిమిది లక్షల రూపాయల వరకు ఇస్తున్నట్లు మండలంలో అర్హత కలిగిన ముస్లిం, మైనారిటీ వర్గాలు సంబంధిత పత్రాలు తీసుకుని సమీప సచివాలయాల్లో ఈ నెల 25వ తేది లోపు నమోదు చేసుకోవాలని ఎంపిడిఓ తెలిపారు.



## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎంపీడీవో

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారుల ఆదేశాల మేరకు మండలంలో 6, 7, 8వ తేదిలలో మూడు రోజుల పాటు భిన్నమైన వాతావరణ పరిస్థితిలు ఉండే అవకాశం ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా మంగళవారం అన్నారు. మండలంలోని వెలిగండ్ల, హుస్సేన్ పురం, జాల్లపాలెం, పందువ గ్రామాల్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో భారీ వర్షాలు, పిడుగులు పడే దానిపై ఎటువంటి జాగ్రత్త వహించాలి అనే దానిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వర్షాలు పడేటప్పుడు పిడుగులు పడే అవకాశం ఉన్నందు వలన ప్రజలు ఎవరు బయటకు రావద్దని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, హౌసింగ్ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీసులకు టోపి, కూలింగ్ గ్లాసులు పంపిణీ

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న పోలీసులకు ఎండ నుండి, వడ దెబ్బ నుండి తమను తాము రక్షించుకోడానికి కనిగిరి డీఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్ తెల్ల టోపీలు, నల్ల కూలింగ్ కళ్లజోళ్లు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కనిగిరి పట్టణంలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చక్కగా విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సిబ్బందిని డీఎస్పీ అభినందించారు. ఇలాగే ట్రాఫిక్ నిర్వహణ చేస్తు ప్రజల మన్ననలు పొందాలని డీఎస్పీ ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ షేక్ ఖాజావలి, ఎస్సై టి.శ్రీరామ్, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## కిశోర బాలికలకు అవగాహన కల్పించాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: వేసవి సెలవుల్లో గ్రామాలలో ఉన్న కిశోరబాలికలను గుర్తించి బాల్యవివాహాలు, మానవ అక్రమ రవాణా, బాలికల సంరక్షణ తదితర అంశాలపై అంగన్వాడీ కార్యకర్తలు, పొదుపు సంఘాల ప్రతినిధులు, మహిళా పోలీసులు, ఆశా కార్యకర్తలు సమన్వయంగా బాలికలకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని పలువురు అధికారులు అన్నారు.మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయ సమావేశ హాలులో కిశోరబాలికలకు అవగాహన కల్పించవలసిన అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వేసవి సెలవుల కారణంగా గ్రామాల్లో గ్రామస్థాయి కమిటీ సభ్యులు కిశోరబాలికలను 10,15 మందిని గ్రూపుగాచేసి వ్యక్తిగత రుతుస్రావ పరిశుభ్రత, నైతికవిలువలు, గుడ్‌టచ్ బ్యాడ్ టచ్,లైంగిక వేధింపులు, బాలికల సంరక్షణకు తీసుకోవలసిన చర్యలు, బాల్యవివాహాలు నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించి ధైర్యం నింపాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ వైద్యాధికారిణి డాక్టర్ హేమద్యుతి, ఐసిడిఎస్ సిడిపిఓ దేవకృపావరం, లీగల్ అధికారి రత్నప్రసాద్, స్వయంకృషి సేవాసంస్థ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామైక్య సంఘాల ప్రతినిధులు, మహిళా పోలీసులు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## జనహృదయ యువనేత కమల్ కిషోర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

బల్లికురవ,మేజర్‌న్యూస్: అద్దంకి నియోజక యువనేత గొట్టిపాటి కమల్ కిషోర్ పుట్టిన రోజు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కమల్ కిషోర్ నివాసం వద్ద నియోజకవర్గ స్థాయిలో పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, మహిళా కార్యకర్తలతో కిక్కిరిసిపోయింది. భారీగా తరలివచ్చిన అభిమానుల నడుమ కమల్ కిషోర్ కేక్ కట్ చేశారు. అనంతరం పూల మొక్కలు అందించి మిఠాయిలు తినిపించి శాలువాలతో అభిమానులు సత్కరించారు. కాగా తన పుట్టినరోజును పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నేతలు, అభిమానులు, శ్రేయోభిలాషులకు కమల్ కిషోర్ ధన్యవాదాలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో బల్లికురవ సర్పంచ్ పందిరి అంజిబాబు, అద్దంకి నియోజక వర్గ టీఎన్ఎస్-ఎస్ అధ్యక్షుడు ముట్లూరి మహేష్ బాబు, జొన్నలగడ్డ అజయ్, జొన్నలగడ్డ చిన్న ఆదెయ్య, మేదర యేసుబాబు, జక్రయ్య, బొంత సురేష్, షేక్ ఈసువలి తదితరులు ఉన్నారు.

## కిశోర వికాసంపై అవగాహన



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని చీర్లదిన్నె ఎస్సీ కాలనీలో కిశోర వికాసం రెండవ సెషన్ ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవిఎస్ పార్వతి ఆధ్వర్యంలో 11- 18 సంవత్సరముల కిషోర్ బాలికలకు సమావేశము నిర్వహించారు. రుతుక్రమం స్త్రీలలో వచ్చే సహజ ప్రక్రియ అని ఇది లేకపోతే మానవజాతే లేదని అన్నారు. రుతుస్రావం వలన రక్తహీనత కలుగుతుందని, నివారణకు తృణ ధాన్యాలు, తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, గుడ్లు, పాలు చేపలు, మాంసం, ఎండిన పండ్లు, గింజలు, బీన్స్, ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు తీసుకోవాలన్నారు. బాలికలందరూ 18 సంవత్సరాలు నిండు వరకు బాల్యవివాహాలు చేసుకోకూడదని, బాలిక విద్యను కొనసాగించాలని, లింగ వివక్షత, లైంగిక వేధింపులు నుండి రక్షణ, సంపూర్ణ పోషకాహారం గురించి అవగాహన కల్పించారు. బాల్య వివాహం నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించి, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిషోర్ బాలికలు, మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలు ఐ.రాజ్యలక్ష్మి, బి.శిరీష, బి.రజిని, ఏ.వరలక్ష్మి పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## పిడుగుపడి మృతి చెందిన కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక చేయూత

### రూ.4లక్షల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పిడుగు పడి మృతి చెందిన ఒంగోలు మండలం పెద్ద దేవరంపాడు గ్రామానికి చెందిన నూకసాని శిరీషా కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక చేయూతను అందించింది. ప్రభుత్వం నుండి మంజూరు అయిన రూ.4లక్షలను బాధిత కుటుంబానికి శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అందించారు. మంగళవారం కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో దామచర్ల వెంట ఎస్ఎన్‌పాడు శాసన సభ్యులు బీఎన్ విజయ కుమార్, డిఆర్వో ఓబులేసు, మేయర్ సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలి

### జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రెవెన్యూ సమస్యలపై వచ్చిన అర్జీల పరిష్కారానికి పూర్తి బాధ్యతాయుతంగా, జవాబుదారితనంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్అన్సారియా రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, రెవెన్యూ అధికారులతో సమావేశమై రెవెన్యూ సదస్సులు, 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చిన అర్జీల పరిష్కారం, జిల్లాలో వివిధ ప్రాజెక్ట్‌కు సంబంధించిన భూ కేటాయింపుల ప్రతిపాదనలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎక్కువగా రెవెన్యూ సమస్యలపైనే అర్జీలు వస్తున్నాయని, వచ్చిన అర్జీలను నిశితంగా పరిశీలించి సమస్యను అర్థం చేసుకొని అనాలసిస్ చేసి నాణ్యతతో పరిష్కరించాలన్నారు. జిల్లాలో గతంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులు, పిజిఆర్ఎస్‌లో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలపై క్షేత్రస్థాయి ఆడిట్‌ను సక్రమంగా నిర్వహించాలన్నారు. అర్జీల పరిష్కారంలో సంబంధిత అర్జీదారులు సంతృప్తి చెందారా లేదా పరిశీలన చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో నెలకొని వున్న రెవెన్యూ సమస్యల వివరాలను, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై గ్రామాల వారీగా నివేదికను వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జిల్లాలో వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి భూ కేటాయింపులపై వచ్చిన అర్జీలను సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు క్షుణ్ణంగా క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి వెంటనే ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు, కనిగిరి ఆర్డీఓలు లక్ష్మిప్రసన్న, కేశవర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధి కల్పనాధికారి బరద్వాజ్, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీనివాసరావు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులు క్రీడాతత్వాన్ని, పోటీతత్వాన్ని పెంపొందించుకోవాలి : ఎస్పీ






ఒంగోలు, మేజర్‌న్యూస్ : తల్లిదండ్రులు వారి పిల్లల్లో దాగిఉన్న క్రీడా నైపుణ్యతను వెలికితీసి ప్రోత్సహించాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిల్డ్రన్ సమ్మర్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కోచింగ్ క్యాంప్ -2025ను మంగళవారం పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఎస్పీ ప్రారంభించారు. ఈ క్యాంపు లో భాగంగా మొదట ఎస్పీ ఫుట్ బాల్ ప్రారంభించారు. జిల్లా ఎస్పీ స్వయంగా పిల్లలతో కాసేపు టగ్ వార్ ఆడి అలరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పిల్లలకు మానసిక ఉల్లాసం, క్రీడల ఆసక్తితో పాటుగా వివిధ క్రీడల పట్ల నైపుణ్యత పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం సమ్మర్ హాలిడేస్‌లో ఈ క్యాంపును నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం మే 6 నుంచి జూన్ 5 వరకు నిర్వహిస్తున్నామని, ప్రతిరోజు ఉదయం 6.30 నుండి 8.30 వరకు అలాగే సాయంత్రం 4.30 నుండి 6.30 వరకు(ఎండ తీవ్రత బట్టి సమయం మారవచ్చు) చాల రకాల ఆటలు జరుగుతాయని, ఈ సమ్మర్ క్యాంప్ లో పాల్గొనేందుకు పోలీస్ పిల్లలు మరియు ఇతర విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్సై ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఆర్ఐలు రమణరెడ్డి, సీతారామిరెడ్డి, ఏఆర్ ఎస్సైలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సంఘ బలోపేతానికి కృషి చేద్దాం

### ఏపీ జేఏసీ మహిళా విభాగం జిల్లా చైర్‌పర్సన్ జయలక్ష్మి




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు ఆదేశాల మేరకు ఏపీ జేఏసీ మహిళా విభాగం ప్రకాశం జిల్లా చైర్‌పర్సన్ ఎన్ జయలక్ష్మి, జనరల్ సెక్రటరీ ఎం. శ్రీదేవి అధ్యక్షతన ఈసీ సమావేశం జరిగింది. ముందుగా ఇటీవల పెహల్గాం దుర్ఘటంలో మరణించిన వారికి సంతాపం తెలియజేశారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు. ఏపీ జేఏసీ అమరావతి జిల్లా విభాగాన్ని బలోపేతం చేయుటకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అదేవిధంగా ఏపిజేఏసి అమరావతి మహిళా విభాగం కార్య క్రమాలు, క్రియాశీలకముగా జరుగుటకు ఆర్థికపరమైన పుష్టి కొరకు నిర్ణయం తీసుకున్నారు. వారంలో ప్రతి మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు సమావేశం అవ్వాలి. మహిళా అసోసియేషన్‌లోని ప్రతి మహిళ సంఘం అభివృద్ధి కొరకు వారి సొంత నిధులను ప్రతి నెల రూ 200 రూపాయలకు తగ్గకుండా ఇచ్చుటకు నిర్ణయించారు.

## కార్మికులందరూ తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

### చీరాల జూనియర్ సివిల్ జడ్జి జె.కాత్యాయని




చీరాల, మేజర్‌న్యూస్: ప్రపంచ కార్మికుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాలు మేరకు చీరాల మండల న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో కొత్తపేటలోని కేవీఎస్ఆర్ హ్యాండ్లూమ్స్ వద్ద కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జడ్జి జె.కాత్యాయని మాట్లాడారు. 20 మందికి మించి ఏ సంస్థలో ఉన్న కార్మికులైన సంఘాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని, వారి హక్కుల కొరకు మాట్లాడవచ్చని తెలిపారు. యాజమాన్యాలు సరైన కారణాలు చూపకుండా కార్మికులను తొలగించినప్పుడు, వారికి రావలసిన వేతనాలు తగ్గినప్పుడు హక్కుగా కోరే అవకాశం ఉందని అన్నారు. బార్ అసోసియేషన్ చైర్మన్ గౌరవ రమేష్ బాబు మాట్లాడుతూ కార్మికులు ఎటువంటి సమస్య వచ్చినా చీరాల మండల న్యాయశాఖ దృష్టికి తీసుకువచ్చి న్యాయం ఉంది అవకాశం ఉందని ముఖ్యంగా మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. పని గంటలు కచ్చితంగా అమలు పరచాలని వారి కోరారు. మహిళా న్యాయవాది జి.ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మహిళల పని చేసే ప్రాంతంలో లైంగిక వేధింపులు నుండి అవసరమైన రక్షణను పొందాలని, పని గంటలు గురించి తెలుసుకోవాలని సమాజంలో ఏం జరుగుతుందో ఆలోచించాలని మీ పిల్లలందరినీ ఖచ్చితంగా చదివించాలని కార్మికులకు సూచించారు. 14 సంవత్సరాలలోపు పిల్లలను పనికి పంపించరాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం కార్యదర్శి రవిబాబు, టూ టౌన్ ఎస్సై రాంబాబు, కేవీఎస్ఆర్ హ్యాండ్లూమ్ మేనేజర్ రవిబాబు, న్యాయ సేవ అధికార సంస్థ నుంచి వీర రాఘవులు, పిఎల్‌వి ఇమ్మానుయేల్, పోలీస్ సిబ్బంది, కేవీఎస్ఆర్ హ్యాండ్లూమ్స్ కార్మికులు పాల్గొన్నారు.

## డిఎంహెచ్‌వోను కలసిన ఒంగోలు అర్బన్, రూరల్ మెడికల్ ప్రాక్టిషనర్స్ వెల్ఫేర్ బృందం



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వెంకటేశ్వరరావు డాక్టర్ టి. వెంకటేశ్వర్లును ఒంగోలు అర్బన్, రూరల్ మెడికల్ ప్రాక్టిషనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బృందం కలిశారు. ప్రకాశం భవనంలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. డిఎంహెచ్‌వోను కలిసిన వారిలో ఒంగోలు అర్బన్, రూరల్ కమిటీ అధ్యక్షులు పి.వెంకటేశ్వర్లు, కార్యదర్శి పివి కృష్ణారావు, కోశాధికారి జానా శ్రీనివాసు, జిల్లా గౌరవధ్యక్షులు జీ. భాస్కర్ రావు, మన కమిటీ గౌరవ సలహాదారు, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్. రమేష్, పి. నాగరాజు, అద్దంకి లెనిన్ బాబు, జీ. అనిల్, హరినారాయణ, డి. సుధాకర్, కె.వి సుబ్బారావు, పి. ఖాజావాలి, దివాకర్ , మహిళా కమిటీ నుండి జీ. అంటోని, సిహెచ్ నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లా లేబొరేటరీ ఇన్‌చార్జ్‌గా వినుకొండ రాజారావు బాధ్యతలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : వైద్యరోగ్య శాఖలో ఎంతో ప్రాధాన్యత కలిగిన ఐపియం జిల్లా ప్రజారోగ్య ప్రయోగశాల ఇన్చార్జిగా సీనియర్ ఎనలిస్ట్‌గా వినుకొండ రాజారావు నేడు బాధ్యతలు స్వీకరించారు. జలమే జీవనాధారం అని స్వచ్ఛమైన నీటి వినియోగం మానవాళికి ఉపయోగమని నీటి వ్యాపారులు తప్పనిసరిగా నీటిని నమూనాలు పరీక్షించుకొని ఉపయోగించుకోవాలని లేబొరేటరీ లో అందుబాటులో ఉన్న రసాయనిక, బ్యాక్టీరియా పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. ఆర్ ఓ ప్లాంట్ నిర్వాహకులు, ఆహార పదార్థాల తయారీదారులు విధిగా నీటి పరీక్షలు చేయించుకోవాలని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీనియర్ వాటర్ ఎనలిస్ట్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇటీవల సీనియర్ ఎనలిస్టుగా పదవీ విరమణ చేసిన బి.త్రినాధరావు, ల్యాబ్ టెక్నీషియన్ యం.ఆనంద్, శాంపిల్ టేకర్ ఎం.గంగాధర్, శివకుమార్ తదితరులు వినుకొండ రాజారావుని అభినందించి ఆహ్వానించారు.

# ఓడుబోయిన శాలివాహనుల బతుకులు

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రచండమైన భానుడి తీక్షణమైన ఉగ్రదాడికి జనం విలవిలలాడుతున్నారు. దాహార్తి తీర్చుకునేందుకు ఉన్నత వర్గాల ప్రజలు చల్లటి పానీయాల కోసం కూల్ డ్రింక్స్, కార్నర్, ఐస్ క్రీమ్ పార్లర్, చల్లటి పండ్ల రసాలు, ఫ్రిడ్జ్ ల వైపు చూస్తారు. పేదవాడు దాహార్తిని తీర్చుకో వడానికి కాస్తంత చల్లటి నీటి కోసం మట్టి కుండ వద్దకు వెళ్లి దాహార్తిని తీర్చుకుంటాడు. అందుకే మట్టి కుండను పేదవాడి ఫ్రిడ్జ్ అన్నారు. అయితే నేడు పేదవాడి ఫ్రిడ్జ్ మట్టి కుండ కనుమ రుగైపోతుంది. వాటిని తయారు చేసే శాలివాహన జీవితాలు అగమ్యగోచరంగా మారుతున్నాయి. భగభగ మండే వేసవి ఎండలకు దాహార్తిని తీర్చుకు నేందుకు పేద మధ్య తరగతి ప్రజలు సరసరి వెళ్ళేది చల్లటి మంచినీటిని అందించే మట్టి కుండ వద్దకే శాలివాహన కుటుంబాలు గతంలో వేసవికి రెండు నెలల ముందు నుంచే కుండల తయారీ ప్రారంభమయ్యేది. సుమారు 6 నెలలు పాటు కుటు ంబంలోని పిల్లలు, పెద్దలు వివిధ రకా లైన మట్టి కుండలు తయారు చేసి మార్కెట్లో విక్రయం ంచేవా రు. దీంతో కాస్తంత డబ్బులు సంపాదించు కునే వారు. ఏడాదిలో వర్షాకాలం, చలికాలంలో కూలీ నాలి పనులు చేసుకుంటూ జీవితాలు గడిపేవారు.



అయితే ప్రస్తుత ఆధునిక సమాజంలో ప్లాస్టిక్ తో తయారు చేసిన వస్తువులు మార్కెట్లోకి విరివిగా రావడంతో మట్టి పాత్రలు వాడకం, కొనుగోలు తగ్గిపోయింది. దీంతో మట్టి పాత్రలకు గిరాకీ తగ్గిపోవడం, శాలివాహనుల వృత్తి గణనీ యంగా తగ్గిపోవడం ప్రారంభమైంది. వేసవిలోనే కనీసం మట్టి కుండలు తయారు చేసుకొని విక్రయిం చుకుంటూ కాలం గడుపుతున్నారు. అయితే వేసవికాలంలో కూడా ఫ్రిడ్జ్ లు, చల్లటి వాటర్ క్యాన్లు, రావడంతో వేసవిలో అంతంత మాత్రంగా ఉన్న వృత్తి కూడా ఫ్రిడ్జ్, చల్లటి వాటర్ క్యాన్లు రావడంతో కుండలు కొనే నాధుడే కరువు అవడంతో శాలివాహన జీవితాలు అగమ్యగో చరంగా మారాయి. దీంతో శాలివాహన యువత ఇతర వృత్తుల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇదే వృత్తి పై ఆధారపడి, రెండో పని చేయలేని శాలివాహనుల జీవితాలు ప్రశ్నార్ధకంగా మారాయి. కుండల తయారీ శ్రమతో కూడుకున్న పని కావడంతో 50 సంవత్సరాలకే ఒంట్లోని జవసత్వాలు సన్నగిల్లి పనిచేయలేక పోతున్నామని శాలివాహనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెల మొత్తం కష్టపడి కుండలు తయారు చేస్తే, వాటిని కాల్చే సమయంలో వాతావరణ అనుకూలించక వర్షం పడితే బట్టి కుప్పకూలి కుటుంబం అంతా నెలరోజులపాటు చేసిన శ్రమ నిరుపయోగ మవు తుంది. మునిగే నక్కపై తాటికాయపడిన చందంగా అంతంతమాత్రంగా వృత్తిని చేసుకుంటున్న శాలివా హనులకు మట్టి కూడా దొరకకపోవడం గమనార్హం. ప్రభుత్వం కనుమరుగవుతున్న కుండల తయారీ వృత్తిని ప్రోత్సహించడానికి శాలివాహనులకు చెరువులలో మట్టి తెచ్చుకునే హక్కును కల్పించాలని, వర్షాలకు బట్టీలు దెబ్బతినకుండా షెడ్ లు నిర్మాణం జరపాలని, 50 సంవత్సరాలు నిండిన శాలివాహనులకు చేనేతలకు మాదిరిగా పింఛన్లు ఇవ్వాలని శాలివాహన సోదరులు కోరుతున్నారు.

## మహిళల భద్రతకు భరోసా శక్తి యాప్





బాపట్ల, మేజర్‌న్యూస్: మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన శక్తి యాప్ ఆవశ్యకత, వినియోగం, దానిలో నిక్షిప్తం చేయబడిన పలు అంశాల గురించి జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లాలోని శక్తి బృందాలు శనివారం మహిళలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాపట్ల, చీరాల, రేపల్లె శక్తి బృందాలు జిల్లాలోని కోచింగ్ సెంటర్స్, ఫ్యాక్టరీలు, మాల్స్, బస్టాండ్లు, రైల్వే స్టేషన్ లు, ఇతర కార్యాలయాలు, జన సమూహం ఉండే ఇతర ప్రదేశాలతోపాటు జిల్లాలోని పలు ముఖ్యమైన ప్రాంతాలను సందర్శించారు. మహిళలకు శక్తి యాప్ ను ఏ విధంగా వారి మొబైల్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవాలి, వినియోగించు విధానం, యాప్ లో పొందుపరచబడి ఉన్న విస్తృతమైన సమాచారం గురించి వివరిస్తున్నారు. అంతేకాకుండా గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ , బాల్య వివాహాల నిషేధ చట్టం, సైబర్ నేరాలు, ఫోక్సో చట్టం, వివిధ హెల్ప్ లైన్ నెంబర్లు వాటిని వినియోగించుకునే ఆవశ్యకత తదితర విషయాల గురించి అవగాహన కల్పిస్తూ ప్రచారం చేస్తున్నారు.



## బాలికల భవితకు కిశోరి వికాసం

కొల్లూరు, మేజర్‌న్యూస్: కౌమార బాలికల సాధికారత లక్ష్యంగా జిల్లా మహిళా అభివృద్ధి,శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో రూపొందించిన కిశోరి వికాస కార్యక్రమంలో భాగంగా యుక్త వయస్సు కలిగిన బాలికలకు వేసవి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు అమృతలూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ అధికారిణి జి.విజయలక్ష్మి తెలిపారు. మంగళవారం కొల్లూరు ఎస్సీ కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో కిశోరి బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత,రక్షణ అంశాలు తదితర విషయాలపై అవగాహన సదస్సు జరిగింది.కొల్లూరు సూపర్వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో సిడిపిఓ మాట్లాడుతూ యుక్త వయస్సు బాలికలకు విద్యా ప్రాముఖ్యత,సంపూర్ణ ఆరో గ్యం,ఋతు పరిశుభ్రత,ఉన్నత విద్య,కెరీర్ మార్గదర్శనం, బాల్యవివాహాల వల్ల జరిగే అనర్ధాలు,సైబర్ భద్రత,ఫోక్సో చట్టం వంటి అంశాలపై వివరించారు.బాలల సంరక్షణకు అవసరమైన టోల్ ఫ్రీ నెంబర్,చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవల వినియోగం,స్వీయ రక్షణ,ఆర్థిక నిర్వహణ, నాయకత్వం,నిర్ణయాధికారం,లింగ వివక్ష,పునరుత్పత్తి ఆరోగ్యం,శారీరక వ్యాయామం, యోగ వంటి పలు అంశాలపై కిశోరి బాలికలకు వేసవి సెలవులలో అంగన్వాడీలు సచివాలయ కేంద్ర పరిధిలో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం శిక్షణ తరగతులు నిర్వహిస్తారన్నారు. మహిళా పోలీస్,అంగన్వాడీ కార్యకర్త,ఏఎన్ఎమ్,వి.ఓ నాయకురాలు,సిఆర్పిలు కలిసి ప్రభుత్వం రూపొందించిన క్యాలెండర్ ప్రకారం నిర్దేశిత బోధన ఆయా అంశాలపై బాలికలకు అవగాహన కలిగిస్తారన్నారు.ఈ శిక్షణా తరగతులను కిశోరీ బాలికలు సద్వినియోగం చేసుకోవాల న్నారు.కార్యక్రమంలో ఎమ్.ఎల్.హెచ్.పి జ్యోతి,యాని మేటర్ నాగేశ్వరమ్మ,అంగన్వాడీ కార్యకర్తలు ఆదిలక్ష్మి, నీరజ,వనజ,మాధవి,కిశోరి బాలికలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మద్యం ఏరులై పారిస్తున్న కూటమి ప్రభుత్వం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికలకు ముందు మద్యం అమ్మకాలను నియంత్రిస్తామని,మద్యం రేట్లు తగ్గిస్తామని అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం,అధికారం చేపట్టాక గ్రామాల్లో మద్యాన్ని ఏరులుగా పారిస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వరికూటి అశోక్ బాబు విమర్శిం చారు.మంగళవారం అయన విలేకరులతో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక మద్యం షాపులను తమ అనుయాయులకు అప్పగి ంచి,గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు నిర్వహిస్తూ మద్యాన్ని నిత్యవసర సరుకులు మాదిరి, అందరికీ అందుబాటులోకి తెచ్చిందని ఎద్దేవా చేశారు. లైసెన్స్ షాపుల్లో పర్మిట్ రూములు లేకపోయినా,బార్లు మాదిరిగా అక్కడే సిట్టింగ్ ఏర్పాటు చేసి సమయపాలన లేకుం డా అర్ధరాత్రి వరకు మద్యం అమ్మ కాలను జోరు గా సాగిస్తున్నార న్నారు,నాలుగు రోడ్ల కూడళ్లలో, బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాల వల్ల ప్రయాణి కులు ముఖ్యంగా మహిళలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని,వీటిని ప్రశ్నిస్తే తప్పుడు కేసులు బనాయిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని అశోక్ బాబు విమర్శిం చారు.గత వైసిపి ప్రభుత్వంలో జరిగిన విద్యుత్ ఒప్పందాలను తప్పువడుతూ అధికరేట్లకు విద్యుత్ ఒప్పందాలు కుదర్చు కున్నారని విమర్శ లు చేసిన చంద్ర బాబు నాయుడు, ప్రస్తుతం జరుగుతున్న విద్యుత్ ఒప్పందాల్లో గత ప్రభుత్వ ంలో ఒప్పం దాల కంటే అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు చేస్తున్నారని ఆ డబ్బు ఎవరి జేబు ల్లోకి వెళుతుందని అశోక్ బాబు ప్రశ్నించారు.

## చట్టరీత్యా బాల్య వివాహాలు నేరం: ఏసిడిపిఓ



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: బాలికలకు 18 సంవత్స రాలు రాకముందే వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని అమృతలూరు ప్రాజెక్టు అసిస్టెంట్ అధి కారిణి బి.విజయరాణి అన్నారు. మంగళ వారంవేమూరు మండలం చావలి,పెరవలి గ్రామ సచివాలయాలలో వేమూరు సెక్టార్ సూపర్వైజర్ అమృతవాణి ఆధ్వర్యంలో కిషోరి వికాసం కార్యక్రమంలో భాగంగా కిశోరి బాలికలకు అవగాహన సదస్సు జరిగింది.ఈ సమావేశంలో విజయరాణి మాట్లాడుతూ కిశోరి బాలికలకు సంపూర్ణ ఆరోగ్యం,ఋతుశు భ్రత,విద్యా ప్రాముఖ్యత,బాల్య వివాహాల వల్ల జరిగే అనర్ధాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.కిశోరి బాలికలు సంపూర్ణ ఆరోగ్యం గా ఉండాలని ముఖ్యంగా ఆకుకూ రలు, చిరు ధాన్యాలతో కూడిన వంటకాలను తీసుకోవాల న్నారు.ప్రభుత్వం మే 2 నుంచి జూన్ 10వ తేదీ వరకు బాలికలకు వేసవి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళా సంరక్షణ కార్యదర్శి,అంగన్వాడీ కార్యకర్త,ఏఎన్ఎం,వివో నాయకురాలు,సిఆర్పిలు కలిసి బాలికల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై శిక్షణా తరగతులను నిర్వహిస్తారన్నారు.యుక్త వయస్సు కలిగిన బాలికలు శిక్షణా తరగతులను సద్విని యోగం చేసుకోవాలన్నారు.సూపర్వైజర్ అమృత వాణి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను బాలికలు సద్వినియోగం చేసుకోవాల న్నారు. కార్యక్ర మంలో ఎమ్ యస్ కె దుర్గ,సూపర్వైజర్ అమృత వాణి,అంగన్వాడీ కార్యకర్తలు పద్మ,నాం చారమ్మ,మాణిక్యం,డి.పద్మ,లక్ష్మి,మరియమ్మ,ఎ మ్.పద్మ,కిశోరి బాలికలు పాల్గొన్నారు.

## రుతుక్రమం, పరిశుభ్రతపై అవగాహన



ఉలవపాడు, మేజర్‌న్యూస్: కిశోరి వికాసం వేసవి సెలవుల్లో భాగంగా మండలంలోని ఆత్మకూరు, చాగొల్లు అంగన్వాడి కేంద్రాల్లో కిశోరి బాలికలకు ఋతుక్రమం, పరిశుభ్రత, ఋతుస్రావం, అపోహలు, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యవంతమైన కుటుంబానికి ఆరోగ్యవంతమైన తల్లి, కౌమర బాల బాలికలకు ప్రత్యేక వైద్యశాలలు, ప్రతి బాలిక, మహిళ ఋతుక్రమంలో పాటించవలసిన జాగ్రత్తలు, పరిశుభ్రత శానిటరీ ప్యాడ్స్ పై సూపర్వైజర్లు ఎం.నాగలక్ష్మి, ఎ.విజయ లక్ష్మి, కిశోర్ బాలికలకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సర్పంచ్ నాళం గోవిందమ్మ, అనూష, రవణమ్మ, మహిళా పోలీస్ మాధురి, అంగన్వాడి కార్యకర్తలు, కిషోర్ బాలికలు తల్లులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధికి ఆటోరిక్షా: కమిషనర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విజన్ 2047 లో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వం పంపిణీ చేసిన ఎలక్ట్రిక్ ఆటోలను మంగళవారం బాపట్ల పురపాలక సంఘ కార్యాలయంలో పురపాలక కమిషనర్ జి.రఘునాథ రెడ్డి ఆటోను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ స్వయం ఉపాధి సంఘాల ద్వారా ఆటో రిక్షా నడపడం ద్వారా, అనేక మంది ప్రజలకు ఉపాధి లభిస్తుంది వారి ఆర్థిక స్థితి మెరుగుపడుతుంది. ఇది ఒక మంచి ఉపాధి మార్గం, ముఖ్యంగా మహిళలకు, వారు ఆర్థికంగా స్వతంత్రంగా జీవించగలుగుతారు ఉపాధి కల్పించే విషయంలో ప్రజలకు సులభతరమైనటువంటి సేవలు అందించే మెప్మా ద్వారా రాపిడోతో అనుసంధానం అయ్యే విధంగా అడుగులు వేస్తున్నామని అన్నారు. మెప్మా సి.యం.యం. నర్రా సుబ్రహ్మణ్యం, సి.ఓ.లు, స్వయం సహాయక గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

## నేడు వాసవి అమ్మవారి జయంతి

దొనకొండ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దొనకొండలోని శ్రీ పట్టాభి రాములు వారి దేవస్థానం నందు బుధవారం వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి జయంతి నిర్వహిస్తున్నట్లు దొనకొండ ఆర్యవైశ్యుల సంఘం వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దొనకొండ మండలంలోని ఆర్యవైశ్యులు అందరూ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

## నెలాఖరు నాటికి అన్నదాత సుఖీభవ

### -ఏవో వెంకటకృష్ణ



అద్దంకి మేజర్ న్యూస్: సన్న, చిన్నకారు రైతులకు ప్రభుత్వం అందించే వ్యవసాయ ప్రోత్సాహం అన్నదాత సుఖీభవ' పథకం లబ్దిని నెలాఖరు నాటికి వారి ఖాతాలకు జమ చేయనున్నట్లు మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. మండలంలో మొత్తం 19,599 మంది రైతులు వెబ్ ల్యాండ్ లో నమోదై ఉన్నారు. రైతు సేవా కేంద్రాల వద్ద ఈ నెల 20 వరకు గ్రామ వ్యవసాయ సహాయ కులు ఈ వివరాలను తనిఖీ చేస్తార న్నారు. మృతులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఆదాయ పన్ను చెల్లించేవారు, కోర్టుకేసులున్నవారు, ప్రజాప్రతినిధులు, రూ.10వేలకు పైగా పింఛన్ పొందే వారిని అనర్హులుగా గుర్తించి, తదుపరి అర్హుల జాబితాను ఆయా రైతుసేవా కేంద్రాల్లో ప్రచురించడం జరుగుతుందని ఆయన చెప్పారు. రైతులు తమ రైతుసేవాకేంద్రాల వద్ద వ్యవసాయ సహాయకులను కలిసి ఆధార్, పట్టాదారు పాస్పుస్తకాల నకల కాపీలను అందించాలని సూచించారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# రాయితీపై పశుపోషకులకు దాణా పంపిణీ



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక పశువుల వైద్యశాల వద్ద మంగళ వారం జిల్లా స్థాయిలో 50 శాతం రాయి తీపై పశు పోషకులకు జిల్లా పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ కే. బేబీ రాణి దాణాను పంపిణీ చేశారు. ఈ దాణాలో 25శాతం మాంస కృతులు ఉంటాయని జిల్లా జెడి. డాక్టర్ బేబీ రాణి తన ప్రసంగంలో పశు పోషకులకు వివరించారు. వేసవిలో వీటి ద్వారా పాల దిగుబడి, వెన్న శాతం తగ్గకుండా ఆర్థికంగా వెసలుబాటు కల్పిస్తుందని ఆమె వెల్లడించారు. పశు పోషకులు ముఖ్యంగా మొదటిగా 80 శాతం రాయితీతో పశువులు, ఆవులకు, ఇన్సూరెన్స్ చేయించుకోవాలని ఆమె కోరారు. ప్రభుత్వ రాయితీ పోను మూడు సంవత్సరాల కాలానికి కేవలం పశు పోషకులు 30 వేల రూపాయలు విలువచేసే పశువుకు 1920 రూపాయలు గాను 1632 రూపాయలు సబ్సిడీ పోను కేవలం 288 రూపాయలు మాత్రమే రైతు చెల్లించాలని జిల్లా జెడి డాక్టర్ బేబీ రాణి ఈ సంద ర్భంగా వివరించారు. గొర్రెలు, మేకలకు, మూడు సంవత్సరాల కాలపరిమితికి సంబంధించి ప్రభుత్వ రాయితీ పోను కేవలం 56 రూపాయలు మాత్రమే చెల్లించి బీమాను పొందాలని ఆయా పోషకులకు జిల్లా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బేబీ రాణి విజ్ఞప్తి చేశారు. వేసవిలో పశువుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై పశు పోషకులకు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిని డాక్టర్ బేబీ రాణి వివరించారు. 50 శాతం రాయితీపై ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన పశువుల దాణాను పశు పోషకులు సద్వినియోగపరుచు కోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిని డాక్టర్ బేబీ రాణి కోరారు. ఈ సందర్భంగా పశు పోషకులకు డాక్టర్ బేబీ రాణి ఈ సందర్భంగా పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంతనూత లపాడు పశువైద్యాధికారి డాక్టర్ బి.ప్రతాప్ రెడ్డి, పశు వైద్య సిబ్బంది, పశు పోషకులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



దర్శి, మేజర్‌న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 17వ జిల్లా మహాసభలు జూన్ 21 22 23 తేదీలలో దర్శిలో జరుగుతున్నాయని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం రమేష్ బాబు తెలిపారు. సిపిఐ 17వ జిల్లా మహాసభల కరపత్రాలను మంగళవారం మోహన్ మిల్క్ లైన్ అధినేత ఆహ్వాన సంఘ గౌరవ అధ్యక్షులు కే శివరామిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్శిలో కమ్యూనిస్టు పార్టీ మహాసభలు జరగటం శుభ పరిణామం అని ఆయన అన్నారు.దర్శి లో ఈ మహాసభలో మొట్టమొదటిసారిగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ మహాసభలో జాతీయ రాష్ట్ర జిల్లా సమస్యలు సమగ్ర అభివృద్ధిపై చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ దర్శిలో రూపుదిద్దుకోబోతుందని ఆయన వివరించారు. ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుండి సిపిఐ కార్యకర్తలు విచ్చేసి మూడు రోజులు పాటు దర్శి లోనే ఉంటారని వివరించారు. ఈ మహాసభలను దర్శి ప్రాంత వాసులంతా కలసి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె. హనుమంతరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజి యాదవ్, ఆర్డబ్ల్యూఎస్ నాయకులు సింగరకొండ శ్రీను, సిపిఐ నాయకులు కల్లూరి పెద్ద ఆంజనేయులు, బత్తుల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పులిహోర, బిస్కెట్లు, పండ్లు పంపిణీ



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎన్ఎస్ నగర్‌లో వెలసిన శ్రీ భగవాన్ సత్య సాయి బాబా మాతృమూర్తి ఈశ్వరమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని సత్య సాయి బాబా సేవ సమితి వారు జిల్లా హాస్పిటల్ నందు ఇన్ పేషెంట్స్ అవుట్ పేషెంట్స్‌లకు పులిహోర ప్యాకెట్లు, బిస్కెట్లు, బ్రెడ్, పండ్లు ఫలహారము పంపిణీ చేశారు. అనంతరం దేవస్థాన కన్వీనర్ గంట రామకృ ష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ రోజు సాయంత్రం నారాయణ సేవ జరుగు తుంది. ప్రతి ఒక్కరు పాల్గొని భగవాన్ బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులు పొంద వలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ సిహెచ్ సుబ్బారా వు డాక్టర్ విజయ బాబు, గోనుగుంట్ల శ్రీధర్, బాల చెన్నయ్య, మునిస్వామి, రూపేష్, కన్వీనర్ ఘంటా రామకృష్ణారెడ్డి, సాయి భక్తులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో శిక్షణ తరగతులు పరిశీలన



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సంతనూతల పాడులోని గ్రంథాలయంలో విద్యార్థులకు జరుగుతున్న వేసవి శిక్షణా తరగ తులను మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి పరిశీలించారు. శిక్షణ పొందుతున్న విద్యార్థులకు విద్యాభివృద్ధిపై జిల్లా కార్య దర్శి ఆదిలక్ష్మి పలు సూచనలు ఇచ్చారు. ఈ శిక్షణ తరగతుల ద్వారా విద్యా ర్థులు మరింతగా రాణించాలని ఆమె కోరారు. వేసవి ఎండల్లో విద్యా ర్థులు బయట తిరగవద్దు అని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు సంబంధించి మంచి పుస్తకాలను అందుబాటులో ఉంచాలని జిల్లా కార్యదర్శి ఆదిలక్ష్మి సంతనూ తలపాడు గ్రంధపాలకులు కే.సత్యనారాయణకు ఆదేశాలు ఇచ్చారు. గ్రంథాల యానికి సంబంధించి రికార్డ్ లను ఆమె పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రంధపాలకులు కే.సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వల్ప భూ ప్రకంపనలు

దర్శి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా దర్శిలో భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి.రెండు సెకండ్ల పాటు భూమి కంపించింది.దర్శి, కురిచేడు, ముండ్లమూరు మండలాలలో భూమి స్వల్పం గా కంపించింది. ఉదయం 10:10సమయం లో స్వల్పం గా భూమి కంపించింది. ముండ్లమూరు మండలం లోని పోలవరం, శంకరాపురం, నూజిల్లా పల్లి, భట్లపల్లి, కంభం పాడు గ్రామాలలో పెద్ద శబ్దం వచ్చినట్లు ప్రజలు తెలిపారు.

## డిఎస్పీ, సిఐలను సన్మానించిన రోటరీ క్లబ్ సభ్యులు



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి రోటరీ క్లబ్ సేవ కార్యక్రమలు నిర్వహిస్తూ దర్శికి మంచి పేరు తీసుకు వస్తున్నా సభ్యులును దర్శి డి.ఎస్.పి లక్ష్మి నారాయణ అభినం దించారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రెండు కుట్టు మిషన్ లు, ఆరు వీల్ ఛైర్ లు డి. ఎస్. పి లక్ష్మి నారా యణ, సి.ఐ రామారావు లబ్ధిదారులుకు పంపిణి చేశారు. ఈసందర్భంగా డి.ఎస్.పి మాట్లాడు తూ మరిన్ని సేవ కార్యక్రమలు నిర్వహించి ప్రజలు మన్నన లు పొందాలని కోరారు. సి. ఐ రామారావు మాట్లాడుతూ 60 వేలు రూపాయలు కుట్టు మిషన్‌లు, వీల్ ఛైర్ లు లబ్ధిదారులు కు అందించిన రోటరీ సభ్యులు ను అభినందించారు.అనంతరం డి.ఎస్.పి, సి.ఐల ను రోటరీ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మాని ంచారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు పానుగంటి కోటేశ్వరరావు, కార్యదర్శి అంబవరపు నారాయణ రెడ్డి, రోటరీ సభ్యులు ఎస్. తిరుపతి రెడ్డి, పేరి రెడ్డి, సోము దుర్గా రెడ్డి, మారం శివ కోటిరెడ్డి, రెడ్డి మాస్త్రీనివాసులు, మారం సత్యనారాయణ రెడ్డి, యేరువా లక్ష్మీనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ నాటకంను జయప్రదం చేయండి



ఒంగోలు, మేజర్‌న్యూస్: కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ ఆధ్వర్యంలో సామాజిక చైతన్య ఉత్సవాలు పేరుతో సంఘం శరణం గచ్ఛామి హైదరాబాదు వారిచే అంబేద్కర్ నాటకాన్ని ఈ నెల 8 ఒంగోలు కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా అంబేద్కర్ భవనం, 9న మద్దిపాడు కళా కేంద్రం పంచాయతీ ఆఫీస్ దగ్గర జరుగే నాటకాలను జయప్రదం చేయాలని ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురామ్ మాట్లాడుతూ.. సామాజిక విప్లవ కెరటం, బానిస సంకెళ్ల విముక్తి ప్రదాతను సమాజమే తన కుటుంబంగా భావించి, కన్నబిడ్డ చావును కూడా వెలివాడల బతుకు భద్రత కోసం త్యజించిన మేరునగధీరుడు, బహుజన సమాజ క్రాంతి వెలుగు రేఖ, బానిస సంకెళ్ల విముక్తి ప్రదాత, బహుజన జ్ఞాన శిఖరం, భారత రాజ్యాంగ రూపకర్త, డాక్టర్ బాబాసాహెబ్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్‌ను చదివాము. ఆచరించే ప్రయత్నం చేస్తున్నాం.. కానీ చూడలేదు. అంబేద్కర్ దృశ్యం ద్వారా అందరికీ మరింత దగ్గర చేసే ప్రయత్నం కెవిపియస్‌గా చేయడం జరుగుతుందని వారు తెలిపారు. 2025 ఏప్రిల్ 22న కర్నూలు జిల్లా నుండి ప్రారంభమవుతున్న ఈ జ్ఞాన యుద్ధం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలలో భాగంగా రాష్ట్రమంతా నెల రోజుల పాటు ప్రదర్శనలు ఇస్తూ రాష్ట్ర కేంద్రం విజయవాడలో ముగుస్తుందని అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు అన్న సత్యాన్ని ప్రజా ముంగిట ఉంచేందుకు చేస్తున్న ప్రయత్నానికి కుటుంబ సమేతంగా హాజరై నాటకాన్ని చూసి సామాజిక ఉద్యమంలో భాగస్వామ్యం కావాలన్నారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి రాఘవులు, మోజస్, జిల్లా కమిటీ సభ్యులు సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాలకు పాల్పడుతున్న యువకులు అరెస్ట్

బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల మండలం పోతురాజు కొత్తపాలెం గ్రామంలో సోమవారం అర్ధరాత్రి సమయంలో వెదుళ్ళపల్లి గ్రామానికి చెందిన కంప వంశీ, షేక్ . కమల్ హాసన్ , దేవర అచ్యుత్ అను ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంపై పోతురాజు కొత్తపాలెం గ్రామంలో రెండు మూడు ఇళ్లల్లోకి అక్రమంగా ప్రవేశించి దొంగతనాలు చేయడానికి ప్రయత్నించగా వారిని చూసిన గ్రామస్తులు బాపట్ల రూరల్ పోలీస్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా బాపట్ల రూరల్ పోలీస్ సిబ్బంది వారిని అదుపులోకి తీసుకుని చట్ట ప్రకారంగా వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచామని తెలిపారు రూరల్ సీఐ శ్రీనివాసరావు.



## వేగం తగ్గించండి.. ప్రాణాలు కాపాడండి

**- ఎస్ఐ కె.మాధవరావు**

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధి లోని కనిగిరి టు కంభం రోడ్డులోని హనుమంతునిపాడు గ్రామంలో ఆటో డ్రైవర్లు, ప్రయాణికులకు హనుమంతు నిపాడు ఎస్సై కె.మాధవరావు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వలన ఎక్కువ ప్రమా దాలు జరుగుతున్నాయని ఆటో డ్రైవర్లు ప్రయాణికులు సమన్వయం పాటించి ప్రాణాలను కాపాడుకోవాలని అన్నారు. ఆటో డ్రైవర్లు నియమాలు పాటించకపోతే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ కూలీలు ఎక్కువ మంది ఆటోలలో వెళ్లి ప్రమాదం బారిన పడిన సంఘటనను గుర్తు చేశారు. అనంతరం ఈ-చలానా నిర్వహించారు.

## అన్న ప్రసాద వితరణను ప్రారంభించిన ఇమ్మడి కాశీనాథ్



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని కంభం రోడ్ నాగుల పుట్ట శ్రీ వీరాంజనేయస్వామి వారి దేవస్థానం నందు మార్కాపురం జనసేన న్యాయ సలహాదారులు రవీంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంను జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ ప్రెసిడెంట్, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, దేవస్థాన కమిటీ వైస్ ప్రెసిడెంట్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.



# 77, 107, 108 జీవోలు రద్దు చేయాలి: ఏఐఎస్ఎఫ్




బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: విద్యార్థులకు గుతిబండలా మారిన 77, 107,108 జీవోలను రద్దుచేసి రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ గుంటూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం బాపట్ల జిల్లా సిపిఐ కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ మాట్లాడుతూ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి ఇచ్చినటువంటి హామీలో భాగంగా పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు, వైసీపీ ప్రభుత్వం పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత చదువులకు దూరం చేసే పద్ధతులలో జీవో నెంబర్ 77 తీసుకువచ్చి కేవలం ప్రభుత్వ విద్యాసంస్థలు చదివే వారికి మాత్రమే ఫీజు రీయింబర్స్మెంట్ పథకం వర్తింపజేస్తుందని ప్రైవేట్ విద్యాసంస్థల్లో పీజీ చేసే విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వర్తించదని జీవో నెంబర్ 77 తీసుకోవడం జరిగిందన్నారు, తక్షణమే జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది విద్యార్థులతో కిటకిటలాడుతున్న యూనివర్సిటీలలో రాష్ట్రవ్యాప్తంగా కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ తీసుకోవడం వల్ల యూనివర్సిటీలో విద్యార్థులు లేనటువంటి దౌర్భాగ్యమైనటువంటి పరిస్థితి ఈ రాష్ట్రంలో నెలకొంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీలో బాగుపరచాలంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కామన్ ఎంట్రెన్స్ ప్రవేశ పరీక్షను రద్దుచేసి ఏ యూనివర్సిటీకి సంబంధించిన ప్రవేశ పరీక్ష ఆ యూనివర్సిటీ నిర్వహించే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్న సందర్భంలో వైద్య విద్యను పేదలకు దూరం చేసే విధంగా జీవో నెంబర్ 107 108 తీసుకువచ్చి వైద్య విద్యను కోట్ల రూపాయలకు అమ్ముతుండడం తో ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మన ప్రభుత్వం అధికారం లోకి వస్తే ఆ జీవోలను రద్దు చేస్తూ ప్రతి పేద విద్యార్థికి వైద్య విద్యను అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారని గుర్తుకు చేశారు, తక్షణమే పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే జీవో నెంబర్ 107 108 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వసతి దివన బకాయిలు తక్షణమే విడుదల చేయాలన్న తూతూ మంత్రంగా 788 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసి చేతులు దులుపుకుందన్నారు,, మాకు కావాల్సింది 788 కోట్లు కాదు 3580 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.. రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్టానుసారంగా ఫీజులు దోపిడీ చేస్తున్నారని, ప్రభుత్వ నిబంధనకు వ్యతిరేకంగా పాఠ్యపుస్తకాలను వేలాది రూపాయలకు అమ్ముకుంటూ వ్యాపారం చేస్తున్నా కూడా కూటమి ప్రభుత్వం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకరం చుడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు డి.దిలీప్, తోకల విజయ్, సోమినేని సందీప్, మామిడిబత్తుల గణేష్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

బాపట్ల, మేజర్న్యూస్: పిడుగుపాటుకు గురైన బాధిత కుటుంబాలను పరామర్శించేందుకు జిల్లా ఇంఛార్జి మంత్రి రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి జిల్లాకు రానున్నారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అకాల వర్షం ఉరుములు మెరుపులు పిడుగుపాటుతో జిల్లాలో ఇద్దరు మృతి చెందారన్నారు. ఆ కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించిందన్నారు. చిన్న గంజాం మండలం సోపిరాల గ్రామానికి చెందిన గడ్డం బ్రహ్మయ్య పిడుగుపాటుతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని జిల్లా ఇంఛార్జి మంత్రి పరామర్శిస్తారన్నారు. పరిహారాన్ని మంత్రి చేతుల మీదుగా ఆ కుటుం బానికి అందించనున్నట్లు తెలిపారు. అలాగే చీరాల మండలం కొత్తపాలెం గ్రామంలోనూ పిడుగుపాటుతో గేదె మృతిచెందగా పశువును కోల్పోయిన ఆ కుటుం బాన్ని పరామర్శించి నష్టపరిహారాన్ని అందిస్తారన్నారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకుంటుందన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడదాం: ఏఐటియుసి



రేపల్లె మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని రేపల్లె నియోజకవర్గం ఏఐటీయూసీ నాయకులు కోన శ్రీను కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సార్వత్రిక సమ్మెలో కార్మికులు, ఉద్యోగులు, పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మంగళవారం రేపల్లె పట్టణంలోని మున్సిపల్ కార్మికులతో కలసి సార్వత్రిక సమ్మె కు సిద్ధమవుతున్నట్లు మున్సిపల్ కార్మికులు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో పనిచేయుచున్న ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ మహిళా ఉద్యోగులకు సంబంధించి క్యాజువల్ లీవ్ కు జీవో నెంబర్ 39 కమిషనర్ కే సాంబశివరావు కి అందజేసారు. ఈ జీవో ప్రకారం మహిళా ఉద్యోగులకు వారికున్న 15 రోజులు క్యాజువల్ లీవ్స్ కాకుండా ఇంకా అదనంగా 5 రోజులు క్యాజువల్ లీవ్ తీసుకొనడానికి అవకాశం ఉందనీ అంతేకాకుండా మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కు సంబంధించిన సమ్మె నోటీసును కమిషనర్ కే సాంబశివరావు కి అంద జె చేశారు. ఈ సమ్మెలో రేపల్లె మున్సిపల్ పరిధిలోని వర్కర్స్ అందరూ సమ్మెకు హాజరవటం జరుగుతుందని రేపల్లె నియోజకవర్గ ఏఐటియుసి కన్వీనర్ కోన శీను తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఏఐటీయూసీ కౌన్సిల్ సభ్యులు పడమటి బిక్షాలు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ బాపట్ల జిల్లా కన్వీనర్ సింగం వాణిశ్రీ, మున్సిపల్ కార్మికులు భూపతి రాజేశ్వరి, రమాదేవి, మేలికా కుమారి , అనూరాధ, ఏసుబాబు, నారాయణ, ముఖర్జీ పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పై సమావేశం



బాపట్ల, మేజర్న్యూస్: అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నుండి నిజాంపట్నం పోర్ట్ వరకు క్రొత్తగా ( గ్రీన్ ఫీల్డ్ ) నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణంపై స్టేక్ హెూల్డర్స్ తో మంగళవారం మధ్యాహ్నం కలక్టరేట్ లోని మినీ శంకరన్ హాల్ లో జరిగిన సమావేశంలో గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ , బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి , బాపట్ల పార్లమెంట్ సభ్యులు టీ. కృష్ణ ప్రసాద్ , గుంటూరు జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ, వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు , బాపట్ల శాసన సభ్యులు వేగేశన.నరేంద్ర వర్మ రాజు , తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, జియంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాపట్ల పార్లమెంట్ సభ్యులు టీ. కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నుండి నిజాంపట్నం పోర్ట్ వరకు క్రొత్తగా ( గ్రీన్ ఫీల్డ్ ) నాలుగు లైన్ల 47.848 కి.మీ రోడ్డు నిర్మాణం వల్ల ఎనలేని ఆర్థిక అభివృద్ధి జరుగుతుందన్నారు. అలాగే లాజిస్టిక్ ఎఫిషియన్సీ పెరుగుతుందన్నారు. ఈ నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి సంబంధిత కేంద్ర మంత్రులతో అనేక దఫాలుగా చర్చించి వారిని ఒప్పించి ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టేందుకు కృషి చేయడం జరిగిందన్నారు. ఈ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి అయితే సూర్యలంక బీచ్ కు , చీరాల బీచ్ తో పాటు అనేక ఆధ్యాత్మిక ప్రదేశాలు మరియు పొన్నూరు లోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం పర్యటకాభివృద్ధి చెందుతుందన్నారు. వైజాగ్ - చెన్నయ్ ఇండస్ట్రియల్ కారిడార్ కు మంచి కనెక్టివిటీ ఏర్పడుతుందని వివరించారు. దీనివల్ల నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ కు ఎక్కడా అవరోధం లేకుండా రోడ్డు ఏర్పడడం వల్ల మరింత ఆర్థిక అభివృద్ధి బలోపేతం అవుతుందని వివరించారు. రోడ్డు నిర్మాణ పనులకు అన్ని అనుమతులు పొందిన తరువాత ఆరు మాసాల్లోపు భూ సేకరణ పనులు పూర్తి చేయాలని , అలాగే 18 మాసాల్లోపు రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని తన ఆకాంక్షను తెలుపుతున్నానన్నారు. అనంతరం స్టేక్ హెూల్డర్స్ అయిన ఆర్ అండ్ బి , విద్యుచ్ఛక్తి , ఇరిగేషన్ , రైల్వే , ఫిషరీస్ , అగ్రికల్చర్ , పంచాయితీ రాజ్ , దేవాదాయ శాఖ , అటవీ శాఖ అధికారులు వారి వారి శాఖలకు సంబంధించి ఏదైనా అంశాలు వుంటే పూర్తి వివరాలతో శుక్రవారం సాయంత్రం లోపు అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ, బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి సూచించారు. వారు అందించిన వివరాలను క్రోడీకరించి ప్రాజెక్టు రిపోర్ట్ తయారు చేసి ఢిల్లీ లోని నేషనల్ హైవే అథారిటీ వారికి పంపి రోడ్డు నిర్మాణానికి అనుమతులు కోరడం జరుగుతుందని తెలిపారు.

## పంచాయితీ సెక్రటరీలను అభినందించిన జిల్లా పంచాయతీ శాఖ అధికారి ప్రభాకర్



బాపట్ల, మేజర్న్యూస్: జిల్లా పంచాయతీ కార్యాలయంలో టీబీ ముక్త్ పంచాయితీలకు ఎన్నుకోబడిన పంచాయతీ సెక్రెటరీలను అభినందిస్తూ క్షయ వ్యాధి లక్షణాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టీబీ అధికారి డాక్టర్ మొహమ్మద్ సాదిక్ మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా టిబి ముక్త్ పంచాయతీలు ఎన్నుకోబడిన గ్రామాల్లో టీబీ రహిత గ్రామాలుగా రూపొందించుకోవాలని కోరారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి కె. ఎల్. ప్రభాకర్ రావు 2024వ సంవత్సరంలో టీబి ముక్త్ పంచాయతీలుగా ఎన్నుకోబడ్డ పంచాయతీల సెక్రటరీలను అభినందించారు. టీ బి వ్యాధి లక్షణాలపై అవగాహన కల్పించారు. జిల్లా టిబి సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు, సర్పంచులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆటల పోటీలు



కర్లపాలెం, మేజర్న్యూస్: కర్లపాలెం శాఖ గ్రంథాలయంలో వేసవి శిబిరంలో భాగంగా విద్యార్థిని విద్యార్థుల చేత కథల పుస్తకాలు చదివించారు.విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు.జీకే పై అవగాహన కల్పించడం జరిగిందని గ్రంథాలయ అధికారిని టీవీ రమణమ్మ తెలియజేశారు.

## కోడిపందెం రాయుళ్లు అరెస్టు



ఉలవపాడు, మేజర్న్యూస్: మండలంలోని కరేడు గ్రామం రెడ్డిపాలెం శివారులో కోడిపందాలు నిర్వహిస్తున్న ట్లు వచ్చిన సమాచారం మేరకు స్థానిక ఎస్ఐ అంకమ్మ తన సిబ్బందితో కోడిపందాలు జరుగుతున్న ప్రదేశం వద్ద దాడి చేసి, 10 మంది వ్యక్తులను, 4 కోళ్లను, రూ.18,500లు నగదును10 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన మంగళవారం తెలిపారు.

## నేడు బొట్లపాలెం తిరునాళ్ల

**- 60మంది తో బందోబస్తు. ఎస్. ఐ మురళి**




దర్శి, మేజర్న్యూస్: మండలం లోని బొట్ల పాలెం పోతులూరి వీర బ్రహ్మహేంద్ర స్వామి తిరునాళ్ల బుధవారం జరగనుంది. తిరునాళ్ల సందర్బంగా దేవాలయం కు రంగులు వేయించారు. దేవాలయం, పరిసరాలను విద్యుత్ దీపాలతో శోభయమనం గా అలకరించారు. తిరునాళ్ల సందర్బంగా నాలుగు విద్యుత్ ప్రభలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. తిరణాల సందర్బంగా దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. డి. ఎస్. పి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సి. ఐ రామారావు నేతృత్వం లో ఐదుగురు ఎస్. ఐ లు, 60మంది సిబ్బంది తో బందోబస్త్ నిర్వహిస్తున్నట్లు దర్శి ఎస్. ఐ యం. మురళీ తెలిపారు.